# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు     తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY



## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954



పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి: 01 | సంచిక: 33 | ఆదివారం, 15 సెప్టెంబర్, 2024 | పేజీలు 05 | వేల రూ: 04/-




ప్రతి బాధితుని కష్టాన్ని గట్టెక్కించాలనేదే ప్రభుత్వ లక్ష్యం

- పారదర్శకమైన నష్ట వివరాల నమోదుకు రీవెరిఫికేషన్
- ఈ నెల 15వ తేదీన ప్రభుత్వానికి నివేదిక అందిస్తాం
- జిల్లా కలెక్టర్ డా. జి.సృజన

# ఏపీలో పెన్షన్లు పెరిగాయ్..
# జీవో జారీ చేసిన ప్రభుత్వం

- కూటమి ప్రభుత్వం ఏర్పాటైన రోజుల వ్యవధిలోనే పెన్షన్ దారులకు శుభవార్త
- ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించాక పేదలకు పింఛను పెంపుపై చంద్రబాబు మూడో సంతకం
- వెయ్యి పెంచుతూ మూడో చేవ్రాలు చేసిన నారా చంద్రబాబు నాయుడు
- మరుసటి రోజే పెన్షన్ పెంపునకు సంబంధించి ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం
- సామాజిక పింఛన్ల పేరును ఎన్టీఆర్ భరోసాగా పునరుద్ధరిస్తూ ఉత్తర్వులు
- పింఛన్ రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచుతూ ప్రభుత్వం ఆదేశాలు
- వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళల పింఛన్ రూ.4 వేలకు పెంపు
- ట్రాన్స్ జెండర్లు, గీత కార్మికులు, మత్స్యకార వర్గాలకు పింఛన్ రూ.4 వేలకు పెంపు
- దివ్యాంగులకు పింఛన్ రూ.3 వేల నుంచి రూ.6 వేలకు పెంపు



# జగన్ నోట మళ్లీ వింత మాటలు..



- విలువలు, విశ్వసనీయత..
- పార్టీ ఎమ్మెల్సీలతో సమావేశం
- ఐదేళ్లు కళ్లు మూసుకోండి
- పైకి లేస్తాం, అధికారం వస్తుంది
- మభ్యపెట్టే మాటలు చెప్పిన జగన్
- కొడతా ఉన్నారంటూ ఆక్రోశం

అమరావతి, జూన్ 13 ఘోర పరాజయంపై ఆత్మ విమర్శలేదు! అంతా ఆత్మ వంచనే! పైగా... విలువలు, విశ్వసనీయత అంటూ కాకమ్మ కబుర్లు! ఇదీ మాజీ ముఖ్యమంత్రి జగన్ తీరు! గురువారం తాడేపల్లి ప్యాలెస్‌లో వైసీపీ ఎమ్మెల్సీలతో ఆయన సమావేశమయ్యారు. ''కళ్లు మూసుకుంటే ఐదేళ్ల కాలం గడిచిపోతుంది' అని మభ్యపెట్టే మాటలు చెప్పారు. " ప్రజల మన్ననలు పొందిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాం. ఎన్నికల్లో ఏమైందో తెలీదు. కళ్లు మూసుకుంటే చాలు ఐదు సంవత్సరాలు అయిపోయింది. మళ్లీ అదే మాదిరి కళ్లు మూసుకుంటే 2029 సంవత్సరం వచ్చేస్తుంది. సినిమాలో ఓన్లీ ఫస్ట్ హాఫ్ మాత్రమే అయింది. ఇంటింటికీ మనం చేసిన మంచి ప్రజల్లో ఇంకా బతికే ఉంది. కాబట్టి మనం మళ్లీ పైకిలేవడం తథ్యం. కాకపోతే కొంచెం సమయం పడుతుంది. అన్నిటికన్నా ముఖ్యమైన విషయం.. విలువలు, విశ్వసనీయత. రాజకీయాల్లో ఈ పదాలకు అర్థం తెలిసి ఉండడం చాలా అవసరం. విలువలు, విశ్వసనీయత లేని మనిషిగా రాజకీయాలు చేద్దామా? లేదా కష్టాలు వచ్చినప్పుడు వాటిని ఎదుర్కొన్ని హుందాగా నిలబడి.. ఐదు సంవత్సరాలు కళ్లు మూసుకుంటే మళ్లీ మన ప్రభుత్వం వస్తుందని గుర్తుపెట్టుకుని అడుగులు వేద్దామా అన్నది కూడా ఆలోచన చేసుకోవాలి " అని జగన్ వ్యాఖ్యానించారు. ఆయన చేశానంటున్న మంచి కంటే... చేసిన చెడే ఎక్కువని జనం ఈ ఎన్నికల్లో తేల్చేశారు. గద్దెదించి... ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా మూలన కూర్చోబెట్టారు. అయినా సరే... 'చేసిన మంచి బతికే ఉంది. మళ్లీ పైకి లేస్తాం' అని జగన్ పేర్కొనడం గమనార్హం. ఇక... ఐదేళ్లపాటు వైసీపీ మూకలు చేసినన దాడులు, దౌర్జన్యాలు, హత్యలను మరిచిపోయి, ' ఈ రోజు వాళ్ల పార్టీకి ఓటు వేయకపోవడమే పాపం అన్నట్టుగా కొడతా ఉన్నారు. ఈ పాపం ఊరికే పోదు' అని జగన్ వాపోయారు. ఐదేళ్లు 'ప్రత్యేక హోదా'ను అటకెక్కించిన జగన్... ఇప్పుడు మళ్లీ ఆ పాట అందుకున్నారు. కొత్త ప్రభుత్వం కొలువు తీరి రెండు రోజులైనా కాకమునుపే... 'ఎన్డీయేలో చక్రం తిప్పే పరిస్థితి వచ్చినా కూడా ప్రత్యేక హోదా అడగకపోవడం చంద్రబాబు చేసిన మరో పాపం' అని నిందించారు. ప్రతిపక్ష నేతగా 14 నెలల పాటు పాదయాత్ర చేశానని, ఆనాటి ఓపిక ఇంకా తనకు ఉందంటూ... మళ్లీ కాళ్లకు పని చెప్పే అవకాశముందని సంకేతాలు పంపారు.


## అగ్ని ప్రమాదం కాదు.. పొగలు.. కంటైనర్ టెర్మినల్ ప్రమాదంపై యాజమాన్యం క్లారిటీ

విశాఖ కంటైనర్ టెర్మినల్‌లో అగ్నిప్రమాదంపై యాజమాన్యం వివరణ ఇచ్చింది. లిథియం బ్యాటరీ కంటైనర్ లోడ్ ఘటనలో ఎలాంటి ప్రమాదం జరగలేదంటూ విశాఖపట్నం కంటైనర్ టెర్మినల్ అధికారులు తెలిపారు. లిథియం బ్యాటరీలను అన్‌లోడ్ చేస్తున్న సమయంలో కంటైనర్‌లోని ఒక బాక్స్‌లో పొగలు వ్యాపించాయని వైజాగ్ కంటైనర్ టెర్మినల్ అధికారులు తెలిపారు. పొగలు వ్యాపించిన వెంటనే చర్యలు తీసుకోవటంతో ప్రమాదం జరగలేదని క్లారిటీ ఇచ్చారు. ఈ ఘటనతో ప్రజలు ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. మరోవైపు ఈ కంటైనర్ లోడ్ ఆగస్ట్ 28వ తేదీన విశాఖకు చేరినట్లు కంటైనర్ టెర్మినల్ అధికారులు తెలిపారు. చైనా నుంచి కోల్‌కతా వెళ్తున్నట్లు వివరించారు. విశాఖ కంటైనర్ టెర్మినల్ ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆరాతీసినట్లు తెలిసింది. వివరాలను అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. శనివారం మధ్యాహ్నం కంటైనర్ టెర్మినల్‌లో ప్రమాదం జరిగింది. కంటైనర్ వద్ద నుంచి పొగలు వ్యాపించడంతో భయాందోళనలు వ్యక్తమయ్యాయి. అయితే పోర్టు సిబ్బంది వెంటనే అప్రమత్తమై వాటిని ఆర్పివేశారు. దీనిపైనే కంటైనర్ టెర్మినల్ అధికారులు క్లారిటీ ఇచ్చారు. ఎలాంటి ప్రమాదం జరగలేదని.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదంటూ వెల్లడించారు. మరోవైపు రజనీకాంత్ మూవీ షూటింగ్ ఘటన జరిగిన ప్రాంతానికి సమీపంలోనే జరుగుతున్నట్లు తెలిసింది. కంటైనర్ నుంచి పొగలు రావటంతో అక్కడి నుంచి మార్చినట్లు సమాచారం.




# ఎమ్మెల్యేలు బజారున పడి తన్నుకోవడం బాధేసింది

- ఆ పార్టీ కుట్రలను ప్రజలు మరిచిపోలే: భట్టి
- అరికెపూడి గాంధీ ఏ పార్టీ ఎమ్మెల్యేనో..ఇటీవల అసెంబ్లీలో సభాపతి చెప్పారు
- గతంలో నన్ను సీఎల్పీ నేతగా లేకుండా చేశారు
- పీఏసీ చైర్మన్ పదవి కూడా నాకు ఇవ్వలేదు
- ప్రజాస్వామ్యాన్ని భ్రష్టుపట్టించింది బీఆర్ఎస్సే



పెద్దపల్లి, సెప్టెంబరు 14 ఎమ్మెల్యేలు బజారున పడి తన్నుకోవడం బాధ అనిపిస్తోందని, అతిగా ముందుకు పోతే ఎలా నియంత్రించాలో ప్రభుత్వానికి తెలుసని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఆయన పర్యటించారు. ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, కౌశిక్‌రెడ్డి మధ్య జరుగుతున్న వివాదంపై నందిమేడారంలో మీడియా అడిగిన ప్రశ్నలకు భట్టి స్పందించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాన్ని గౌరవించాలి కాబట్టి, వాళ్లు బజారున తన్నుకుంటూ ఉంటా ఉంటే కొంత ఉపేక్షించామన్నారు. గాంధీ ఏ పార్టీకి చెందిన వారు అనే విషయమై ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశంలో పార్టీల వారీగా సభాపతి చెప్పారని, ఆయన తమ పార్టీ నేత కాదంటే ఎలా అని ఆయన బీఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు. ఎందుకు ఈ గందరగోళమని అన్నారు. గతంలో తనను సీఎల్పీ నేతగా లేకుండా చేశారని, పీఏసీ చైర్మన్ పదవి తనకు ఇవ్వకుండా వేరే వాళ్లకు ఇచ్చారని, ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య విలువల గురించి బీఆర్ఎస్ ఇప్పుడు మాట్లాడవద్దని సూచించారు. సీఎల్పీ లేకుండా ఆనాడు బీఆర్ఎస్ చేసిన కుట్రలను ప్రజలు మరిచిపోలేదన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం భ్రష్టుపట్టిపోవడానికి కారణం బీఆర్ఎస్ పార్టీ అని మండిపడ్డారు. ఎమ్మెల్యేల వివాదం వెనుక ఒక పెద్ద తల ఉందంటున్న బీజేపీ నాయకులు రాజకీయ ఉనికి కోసం తహతహలాడుతున్నారని, వారిని ప్రజలు పట్టించుకోరని భట్టి అన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదు, మోటార్లు నడువవని అన్న బీఆర్ఎస్ నాయకులకు చెంప దెబ్బ కొట్టేలా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామని భట్టి విక్రమార్క అన్నారు. భవిష్యత్తులో తెలంగాణను పవర్ మోడల్ రాష్ట్రంగా చూడబోతున్నామని, 2029-30 నాటికి రాష్ట్రంలో 20 వేల మెగావాట్ల గ్రీన్ పవర్‌ను ఉత్పత్తి చేస్తామని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం, జూలపల్లి, పెద్దపల్లి మండలాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు ధర్మారం, పెద్దపల్లిలో జరిగిన బహిరంగ సభల్లో ఆయన ప్రసంగించారు. వ్యవసాయ రంగానికి భవిష్యత్తులో సౌర విద్యుత్ అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీ?ధర్ బాబు మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో ఇద్దరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్టుకుంటుంటే ఆ నెపాన్ని కాంగ్రెస్‌పై రుద్దడం సరైంది కాదన్నారు. అభివృద్ధి, సంక్షేమం తమకు రెండు కళ్ల లాంటివన్నారు. హైదరాబాద్‌లో శాంతి భద్రతలకు విఘాతం సృష్టిస్తుంది బీఆర్ఎస్ పార్టీయేనని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రభుత్వం ధర్నాలు చేసుకునేందుకు ప్రతిపక్షాలకు స్వేచ్ఛనిచ్చినా.. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తోన్న బీఆర్ఎస్ నేతలు భౌతిక దాడులను ప్రోత్సహిస్తున్నారని హైదరాబాద్‌లో మండిపడ్డారు. ఇక, సీఎం రేవంత్ రెడ్డి పాలనపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు బదులిస్తూ.. పదేళ్లు పాలించినోళ్లు పది నెలలు కూడా ఓపికగా ఉండలేకపోతున్నారని ఎద్దేవా చేశారు.

# విద్యార్థులు ఎగిరి గంతేసే వార్త

## పాఠశాలలకు వరుస సెలవులు..

ఆంధ్రప్రదేశ్‌లోని స్కూలు విద్యార్థులకు శుభవార్త. మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఏపీ ప్రభుత్వం సోమవారం పాఠశాలలకు సెలవు ప్రకటించింది. రేపు ఆదివారం సెలవుతో పాటుగా సోమవారం కూడా సెలవు ప్రకటించడంతో విద్యార్థులకు రెండు రోజులు సెలవులు వచ్చినట్లైంది. మంగళవారం రోజు పాఠశాలలు తిరిగి తెరుచుకోనున్నాయి. వాస్తవానికి శనివారంతో కలిపి మూడు రోజులు సెలవులు రావాల్సి ఉండేది. అయితే భారీ వర్షాలు, వరదల కారణంగా ఈ మధ్యకాలంలో ఏపీలో పాఠశాలలకు చాలా సెలవులు ప్రకటించారు. పలు జిల్లాలలో వరుస సెలవులు ఇచ్చారు. ఈ నేపథ్యంలో స్కూలు పనిదినాలను దృష్టిలో ఉంచుకుని రెండో శనివారం కూడా (సెప్టెంబర్ 14) పాఠశాలలు నిర్వహించారు. ఇప్పుడు సెప్టెంబర్ 15 (ఆదివారం) తోడు సెప్టెంబర్ 16( మిలాద్ ఉన్ నబీ) సెలవు కూడా రావటంతో రెండు రోజులు సెలవులు వచ్చాయి. మరోవైపు ఈ నెలలో మరో మూడు రోజులు పాఠశాలలకు సెలవులు రానున్నాయి. రెండు ఆదివారాలతో పాటుగా నాలుగో శనివారం కూడా విద్యార్థులకు సెలవు లభించనుంది. మరోవైపు తెలంగాణలో మాత్రం మిలాద్ ఉన్ నబీ సెలవును మంగళవారం జరుపుకోనున్నారు. సెప్టెంబర్ 17వ తేదీన మిలాద్ ఉన్ నబీ సెలవు రోజుగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో గణేష్ నిమజ్జనంతో పాటుగా మిలాద్ ఉన్ నబీ ఒకే రోజు జరుపుకోనున్నారు. వీటిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తోంది. ఏపీని ఇటీవలి కాలంలో భారీ వర్షాలు, వరదలు వణికించాయి. ముఖ్యంగా ఉత్తర కోస్తా, కోస్తాంధ్ర జిల్లాలలో భారీ వర్షాలు కురిశాయి. దీంతో పలు జిల్లాలలో స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటించారు. ఎన్టీఆర్ జిల్లా, ఏలూరు, గోదావరి, అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాలలో వరదలు, వర్షాల ప్రభావం అధికంగా ఉంది. దీంతో ఆయా జిల్లాలలోని పరిస్థితులను అనుసరించి సెలవులు ప్రకటించే అధికారం కలెక్టర్లకే కేటాయించారు. ఈ నేపథ్యంలో వాతావరణశాఖ హెచ్చరికలతో పలు జిల్లాలలో సెలవులు ప్రకటించారు. ఈ వరుస సెలవుల కారణంగా విద్యార్థుల చదువుకు ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ నేపథ్యంలోనే రెండో శనివారం సెలవు రోజు అయినప్పటికీ తరగతులు నిర్వహించారు.

# గణేష్ నిమజ్జన శోభ యాత్ర ప్రశాంత వాతావరణములో జరుపుకోవాలి

నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 14 : జిల్లాలో సోమవారం నిర్వహించే గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో నిమజ్జనం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ అన్ని రకాల ముందస్తు ఏర్పాటు చర్యలు తీసుకుంది అని జిల్లా ఎస్.పి తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రధాన రహదారులతో పాటు వివిధ కాలనీల్లో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ సీసీటివి కెమెరాలతో పాటు ప్రత్యేకంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, జిల్లా పోలీసు కార్యాలయానికి అనుసంధానం చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లా కేంద్రంలోని కమాండ్ కంట్రోల్ రూం నుంచి అధికారులు నిరంతరం పర్యవేక్షించనున్నారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని గణేష్ విగ్రహాలు, మండపాలకు జియో ట్యాగింగ్ చేసిన పోలీసులు తమకు కేటాయించిన నంబర్లతో శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోనున్నారు.నల్లగొండ పట్టణ కేంద్రంలోని 9 అడుగుల లోపు విగ్రహాలు నల్లగొండ పట్టణంలోని వల్లభ రావు చెరువు వద్ద నిమజ్జనం ఏర్పాటు చేయడం జరిగింది.9 అడుగుల పై బడిన విగ్రహాలు 14వ మైలురాయి వద్ద నిమజ్జనం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ నిఘా పెట్టామని తెలిపారు.



### సిసిటివి కెమెరాల పర్యవేక్షణలో శోభయాత్ర...

జిల్లాలోని పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన రహదారులు, నల్గొండ పట్టణంతో పాటు మిర్యాలగూడ మరియు దేవరకొండ వంటి ప్రధాన పట్టణాలలో గణేష్ నిమజ్జన శోభయాత్రను 24/7 జిల్లా పోలీసు కార్యాలయం కమాండ్ కంట్రోల్ పర్యవేక్షిస్తుంది. జిల్లావ్యాప్తంగా పోలీస్ శాఖ తరపున నేను సైతం, కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా మా ప్రాజెక్టు కింద ఏర్పాటు చేసిన సుమారు 1660 సీసీటీవీ కెమెరాలను ఆయా పోలీస్ స్టేషన్లకు అనుసంధానం చేశామని అన్నారు.

### నిమజ్జన ప్రాంతాల్లో ఏర్పాట్లు పూర్తి....

జిల్లాలోని ప్రధాన నిమజ్జన ప్రాంతాలైన నల్గొండ పట్టణంలోని వల్లభరావు చెర్వు, మూసి రివర్,14 వ మైలు రాయి, మిర్యాలగూడ వాడపల్లి, నాగార్జునసాగర్,దయ్యాలగండి, అడవిదేవులపల్లి,దేవరకొండ కొండబీమనపల్లి,డిండి వద్ద పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసి,పోలీసు పికెట్లు ఫ్లడ్ లైట్లు,క్రేన్లు , ఏర్పాటు చేశామని,నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉన్నారు. ఎక్కడా ఎలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు జిల్లాలో ఏ ప్రాంతానికి వెళ్లినా ఐదు నుంచి పది నిమిషాల వ్యవధిలో పెట్రో వాహనాలు, బ్లూకోట్స్, సంబంధిత పోలీసు అధికారులు అప్రమత్తమయ్యేలా ఆన్లైన్ విధానంలో భద్రతను పర్యవేక్షిస్తున్నారు.

### పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ డైవర్షన్...

సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రజలు, వాహనదారులకు శోభ యాత్ర సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా శోభ యాత్ర నిర్వహించే మార్గం గుండా ట్రాఫిక్ డైవర్షన్ ఏర్పాటు చేయడం జరిగింది. వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు శోభ యాత్రకు నిర్దేశించిన మార్గం గుండా వెళ్తూ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీసు వారికి సహకరించాలి.

### నిమజ్జన భద్రత కోసం 950 మంది సిబ్బంది

గణేష్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా జిల్లా పోలీసు శాఖ బారీ భద్రతను ఏర్పాటు చేసింది. జిల్లాలో ఒక ఎస్పీ, ఇద్దరు ఏ ఎస్పీ , ఆరుగురు డీఎస్పీలు, 28 మంది సీఐలు, 70 మంది ఎస్సైలు, 620 మందికి పైగా ఏఎస్ఐలు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు, ఏఆర్ సిబ్బంది మరియు 250 మంది ట్రైనీ కానిస్టేబుళ్లు బందోబస్తు విధులు నిర్వహించనున్నారు.

### శోభయాత్ర లో పాల్గొనే భక్తులు పాటించ వలసిన నిబంధనలు....

శోభయాత్ర జరిగే ప్రాంతాలలో యాత్ర జరిగేటప్పుడు ట్రాఫిక్ డైవెర్షన్ ఉంటాయి.కాబట్టి ప్రజలు దానికి అనుకూలంగా సిద్ధం కావాలి,గణపతి విగ్రహాల్ని తీసికొని వెళ్ళే వాహనాలను చెకప్ చేయించుకోవాలి,మద్యం త్రాగి వాహనాలను నడుప రాదు, మద్యం త్రాగి వాహనాలు నడిపే వారిపై ఆల్కామీటర్ పరీక్షలు జరుపబడును, మద్యం త్రాగివున్నట్లుయితే వారిపై చర్యలు తీసికొనబడును, డి.జేలకు ఎట్టి పరిస్థితిలో అనుమతి లేదు,టపాకాయలు కాల్చరాదు,మహిళలు , విలువైన వస్తువులు ధరించకుండా ఉంటే మేలు ఊరేగిం పులో చిన్న పిల్లలు తప్పిపోయే అవకాశం ఉంటుంది . కాబట్టి తగు జాగ్రత్తలు తీసికోవాలి నిమజ్జనం జరిగే ప్రాంతంలో చెరువుల, కాలవల వద్ద చిన్న పిల్లలు అనుమతించబడరు . ప్రజలు పోలీసులకు సహకరించి శోభాయాత్ర విజయవం తంగా పూర్తి అయేటట్లు చూడాలి.

### నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు...

జిల్లాలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నాం. ఇందుకోసం పోలీసు శాఖ ప్రత్యేకంగా నిర్వాహకులకు ఇప్పటికే పలు సూచనలు తెలపడం జరిగింది.ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# నిమజ్జనం రోజు అల్లర్లు సృష్టిస్తే రౌడీ షీట్లు తెరుస్తాం

## – సిఐ నిరంజన్ రెడ్డి



మెట్ పల్లి ( మన వెలుగు ) సెప్టెంబర్ 14 : జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు వినాయక నిమజ్జనం రోజు అల్లర్లు సృష్టిస్తే రౌడీ షీట్లు తెరుస్తామని మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మెట్ పల్లి సర్కిల్ పరిధిలో ఈ నెల 16, 17 తేదీలలో జరిగే వినాయక నిమజ్జనం సందర్భంగా ఎవరైనా అల్లర్లు సృష్టిస్తే వారిపై రౌడీ షీట్లు తెరుస్తామని, నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరగడానికి పోలీస్ శాఖ ఆధ్వర్యం లో పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగానే రౌడీ షీటర్లు, ఆటంకం కలిగించే వారితో పాటు డీ జె నిర్వాహకులను తహశీల్దార్ ల ఎదుట బైండో వర్ చేయడం జరిగిందని, మెట్ పల్లిలో 96 మందిని, మల్లాపూర్ లో 42మందిని, ఇబ్రహీంపట్నంలో 37 మందిని బైండో వేర్ చేశామని. కొత్తగా ఎవరైనా నిమజ్జనం రోజున అల్లర్లు చేసి ఆటంకం కలిగిస్తే వారిపై కూడా రౌడీ షీట్లు తెరుస్తామని. రౌడీ షీట్లతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని. దీనిని దృష్టిలో పెట్టుకుని వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరుపు కోవాలి. నిమజ్జనం మధ్యాహ్నం 12గంటల నుంచి మొదలు పెట్టి రాత్రి 11గంటల లోపు ముగించాలని. డీజె నిర్వాహ కులు ఎట్టి పరిస్థితుల్లోను సౌండ్ బాక్సులు ఇవ్వవద్దని. ఒకవేళ ఇస్తే వాటిని సీజ్ చేయడంతో పాటు వారిపై కేసులు నమోదు చేస్తామని,మద్యం షాపులు మూసివేయాలని, నిబంధనలు ఉల్లంగిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటా మని,గ్రామాల్లో కూడా ఎక్కడైనా మద్యం అమ్మితే తీవ్రమైన చర్యలు ఉంటాయని, నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరగడానికి అందరూ పోలీసులకు సహకరించాలని అన్నారు. దాదాపు వంద సీసీ కెమెరాలు అమర్చబడినవని, 150 మంది పోలీసులు మరొక 50 మంది స్పెషల్ పోలీసులు బందోబస్తు నిర్వహిస్తారని మరియు ట్రాఫిక్ నిబంధనలు ఈ క్రింది విధంగా ఉంటాయని, అయ్యప్ప గుడి వద్ద నుండి పాత బస్టాండ్ మీదుగా వట్టివాగు వరకు వన్ వే ట్రాఫిక్ ఉంతుందని నిమజ్జనం దగ్గర ఇరువైపులా భారీ కేడ్లు అమర్చ బడ్డాయని, ట్రాఫిక్ పోలీసులు చెప్పిన విధంగా ప్రజలు సంయమనం పాటించి ట్రాఫిక్ పోలీసులకు ఇబ్బంది కలగకుండా సహకరించాలని మరియు నిమజ్జనం జరుగు సమయంలో రోడ్డుకు నిమజ్జనం మొదలగు స్థలం నుండి నిమజ్జనం జరిగే స్థలం వరకు ఇరువైపులా షాపులను మూసివేయాలని వ్యాపారస్తులను కోరారు.ఈ బందోబస్తు మెట్పల్లి డి.ఎస్.పి ఉమామహేశ్వరరావు పర్యవేక్షణలో జరుగుతుందని సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.

# వినాయక నవరాత్రి ఉత్సవాలలో అన్నదాన కార్యక్రమం

జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 14 : మన ప్రెస్ క్లబ్ కోరుట్ల ఆధ్వర్యంలో ద్వితీయ సంవత్సరం వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు . ఈ కార్యక్రమం లో భాగంగా అర్చకులు బ్రహ్మన్న శంకర్ నేతృత్వంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ పూజా కార్యక్రమాలు మన ప్రెస్ క్లబ్ సభ్యుల సమక్షంలో నిర్వహించారు. ఈ ఉత్స వాలలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ హాజరై స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఉదయం స్వామివారి సేవలో పాల్గొన్న కౌన్సిలర్ దాసరి రాజశేఖర్ అన్న ప్రసాదానికి కొబ్బరికాయ కొట్టి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లికార్జున్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అన్నం అనిల్, అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇట్టి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు చౌల నవీన్, వేముల పరంధామ్, టైగర్ అలీ నవాబ్, విజయ్ పాటిల్, గంగాధరి రాజేంద్రప్రసాద్, గిన్నెల శ్రీకాంత్, హాజరవగా వారికి మన ప్రెస్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉరుమడ్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు, కొండ్లేపు అర్జున్, లింగ ఉదయ్ కుమార్, ఉత్సవ కమిటీ కన్వీనర్ వనతడుపుల నాగరాజు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు సైదుగంగాధర్, గుడిసె కోటేష్, కోడూరి ప్రేమ్ కుమార్, బాలే అజయ్, వన తడుపుల సంజీవ్, కట్టెకోల సురేష్, చింతోజి రాధాకృష్ణ, మచ్చ రాఘవేంద్ర, కొయ్యాల్కర్ ప్రవీణ్, సంగ మహేష్, బచ్చు వంశీ కృష్ణ, మిట్టపల్లి బుచ్చిరెడ్డి, మంచి కట్ల విజయ్ తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి




ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 14 : ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మండల పరిధిలోని పిప్పిరి గ్రామపంచాయతీని దత్తత తీసుకోవడాన్ని ఎమ్మార్పీఎస్ సంపూర్ణంగా స్వాగతిస్తూ.. అలాగే మండల పరిధిలో కనకాయి లిఫ్ట్ ఇరిగేషన్ కు కేటాయించిన సుమారు 45 కోట్ల నిధులను వెంటనే విడుదల చేసి సర్వే పనులను. చెప్పట్టి రైతాంగాన్ని. ఆదుకోవాలి. అంతర్రాష్ట్ర రోడ్ అయినా ఇచ్చోడ నుండి బజర్ హత్నూరు రోడ్డు వెడల్పు పనులను ప్రారంభించాలి, దేగమా గ్రామ నిర్వాసితులకు న్యాయం చేయాలి అలాగే మండల పరిధిలోని గ్రామాలలో నేలకొన్న అనేక సమస్యలపై తమరు స్పందించిన హామీలను త్వర త్వరగా అమలు చేయాలని కుప్టి ప్రాజెక్టును పనులను ప్రారంభించాలని. కోరుతున్నాం ఈ విషయంలో గౌరవ జిల్లా కలెక్టర్ గారు. ప్రత్యేక చొరవ తీసుకొని నియోజవర్గ%శీ% తో పాటూ మండల అభివృద్ధికి. తోడ్పాటును అందించాల్సిం దిగా ఎమ్మార్పీఎస్ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు గోటి ముక్కలే మధుకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు. గవాలే అనిల్ కుమార్, ప్రభు అయిండ్ల సాయి మాదిగ, రాజు మాదిగ, రాజేశ్వర్, పోషెట్టి, రావి, మణికంఠ, రాకేష్, మహేష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలను ప్రభుత్వం ఆదుకోవాలి



ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 14 : ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండల కేంద్రంలోని దళిత కుటుంభానికి చెందిన గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడైన దాసరి శ్రీను దంపతులు ఇద్దరు రెండు నెలల వ్యవధిలో అకాల మరణం చెందడం వలన ఇంటి పెద్ద దిక్కులను కోల్పోయి అనాధలుగా మిగిలిన ఇద్దరు పిల్లల పరిస్థితి దయ దినాస్థితిలో ఉంది. ఇలాంటి నేపథ్యంలో ఆ కుటుంబ%శీ%. నిత్యం దిన దిన గండం గా దిక్కుతోయని స్థితిలో ఉన్న ఈ అనాధ పిల్లలను జిల్లా కలెక్టర్ మరియు స్థానిక ఎమ్మెల్యే వీరి సమస్య విషయంలో ప్రత్యేక చొరవ తీసుకొని తక్షణ సహాయం కింద అనాధలైన వారికి ప్రభుత్వపరంగా దక్కాల్సిన అవసరాలను అందే విధంగా ప్రత్యేకంగా దృష్టి పెట్టి ఆదుకొని అండగా ఆత్మస్థైరం నింపాల్సిందిగా. రాష్ట్ర ప్రభుత్వాన్ని. ఎమ్మార్పీఎస్ పక్షాన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ విజ్ఞప్తి చేశారు. ఈ పరామర్శించిన వారిలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గైక్వాడ్ సురేష్ మాదిగ, సీనియర్ నాయకులు దుబ్బాక సుభాష్ మాదిగ, గోటుముక్కుల మధుకర్ మాదిగ, సుంకే అనిల్ మాదిగ, స్థానిక కుల పెద్దలు కోలపురి గురుమూర్తి, ఒరగంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు..

# సీతారాం ఏచూరి మరణం దేశానికి తీరని లోటు

నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 14 : ఎస్.ఎఫ్.ఐ పూర్వ జాతీయ అధ్యక్షులు సీతారాం ఏచూరి మరణం దేశానికి తీరని లోటని ఎస్.ఎఫ్.ఐ జిల్లా కమిటీ ఆయన మరణానికి సంతాపాన్ని ప్రకటించారు. ఈ సందర్భం గా నల్లగొండ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో సంతాప సభ ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సంతాప సభ నుద్దేశించి మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మాజీ కౌన్సిల్ సలీం మాట్లాడుతూ.. సితారాం ఏచూరి మరణం విద్యార్థి ఉద్యమానికి భారత దేశ వామపక్ష ఉద్యమాలకు తీరని లోటు అని అన్నారు.ఏచూరి చిన్న తనం నుంచే వామపక్ష ఉద్యమాల్లో చాలా చురుకుగా పని చేసేవారు అని ఏచూరి కి నల్లగొండ జిల్లా తో చాలా సంబంధాలు కూడా వున్నాయి అని అన్నారు. ఈ సందర్భంగా వారికి నివాళిఅర్పిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం ప్రకటించారు.1974లో ఎస్ ఎఫ్ ఐ లో చేరిన సీతారాం ఏచూరి జె ఎన్ యు లో చేరి యూనివర్శిటీ సమస్యలపై పోరాడారు. ఎమర్జన్సీ కాలంలో విద్యార్థి హక్కులపై పోరాడుతూనే నాటి ప్రధాని ఇందిరాగంధీ ముందు ధైర్యంగా నిలబడి కొట్లాడారని, 1977–78 వరుసగా 3 సార్లు జె ఎన్ యు విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా పనిచేశారని గుర్తు చేశారు. 1984లో జాతీయ అధ్యక్షులుగా పనిచేశారని ఆ కాలంలో దేశంలో ఎస్ ఎఫ్ ఐ ఎన్ని నిర్బంధాలు ఎదుర్కొని బాలమైన విద్యార్థి సంఘంగా అన్ని విశ్వవిద్యాలయాలలో విజయ బహుట ఎగురవేసిందని తెలిపారు. విద్యార్థి సంఘంలో పనిచేస్తున్న సమయంలో అనేక ఉద్యమాలు, పోరాటాల గురించి అధ్యయనం చేస్తూనే ప్రపంచ దేశాలలో కమ్యూనిస్టు, కార్మిక ఉద్యమాలకు అండగా నిలిచారు. దేశంలో అణగారిన వర్గాలకు రాజ్యాంగ ఇచ్చిన హక్కులు, సామాజిక తరగతుల హక్కులకై అలుపెరగని ఉద్యమాలు చేశారని, పార్లమెంటులో హక్కుల కోసం , రాజ్యాంగ రక్షణ కోసం పోరాడారని కొనియాడారు.ప్రపంచంలోనే అత్యుత్తమ యూనివర్సిటీలలో అనేక అంశాలపై సీతారాం ఏచూరితో ఉపన్యాసాలు ఆయన ఆహ్వానించి మరీ ఇప్పించేవారని, అందుకే దేశం ఒక గొప్ప మేధావిని కోల్పోయిందని అన్నారు. వారి మరణానికి తీవ్ర సంతాపం తెలియజేస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామనిహా తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ నల్లగొండ జిల్లా కమిటీ జోహార్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ స్పందన, అంజలి, మౌనిక, కల్పన రాధిక స్వప్న, మమతా, మానస పూజ , తదితరులు పాల్గొన్నారు



# బడి బయట పిల్లల సర్వే

ఆదిలాబాద్ ప్రతినిధి( మన వెలుగు ) సెప్టెంబర్ 14 : బాలల హక్కుల పరిరక్షణ వేదిక ఆదిలాబాద్ జిల్లా కమిటీ తరపునుంచి బడికి వెళ్ళని పిల్లల సర్వే చేయడం జరుగు తుంది పిల్లలు ఏ కారణం చేత బడికి వెళ్తలేరో సమస్యలను వారి తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు ఐదు నుంచి 18 సంవత్సరాలు పిల్లలందరూ బడికి వెళ్ళేటట్టు చూడాలని తల్లిదండ్రులని విజ్ఞప్తి చేశారు పిల్లలను పనిలో పెట్టుకుంటే చట్టపరంగా చర్యలు ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ వేదిక ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి జాదవ్ సాంబశివరావు మరియు సభ్యులు పాల్గొన్నారు.





# ప్రతి బాధితుని కష్టాన్ని గట్టెక్కించాలనేదే ప్రభుత్వ లక్ష్యం

ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల ముంపునకు గురై నష్టపోయిన బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేసి.. వారిని కష్టాల నుంచి గట్టెక్కించాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా నష్టాల వివరాలను నమోదు చేయడం జరిగిందని.. అత్యంత పారదర్శకంగా నివేదికలను రూపొందించి ఈ నెల 15న రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించేందుకు ప్రత్యేక బృందాలతో రీవెరిఫికేషన్ (క్రాస్ చెక్) నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.సృజన తెలిపారు. జిల్లా కలెక్టర్ డా. జి.సృజన శనివారం నగరంలోని సింగ్‌నగర్ వాంబే కాలనీ ప్రాంతంలో పర్యటించి నష్ట వివరాల డేటా రీవెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సృజన మాట్లాడుతూ జిల్లాలో వరద ముంపు నష్టాల నమోదు ప్రక్రియను దాదాపు పూర్తిచేయడం జరిగిందన్నారు. ఏ కారణంచేతనైనా నష్టాల వివరాలు నమోదుకాని వారికి సంబంధిత సచివాలయాల ద్వారా మరో అవకాశం కల్పించి క్షేత్రస్థాయిలో ఎన్యూమరేషన్ బృందాలు పరిశీలించిన వివరాలను యాప్‌లో నమోదు చేయడం జరిగిందన్నారు. నష్ట వివరాలను నమోదుచేసి, నష్టపోయిన ప్రతి బాధితునికీ సాయమందించి వారిని కష్టాల నుంచి గట్టెక్కించి ఆదుకోవాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పారదర్శకంగా నివేదికలు రూపొందిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ముంపునీటి కారణంగా నష్టపోయిన గ్రౌండ్ ఫ్లోర్ నివాసితులతో పాటు మొదటి అంతస్తులో ఎలాంటి నష్టం జరిగినా.. అలాంటి వాటి వివరాలను కూడా సేకరించి, నివేదికలో పొందుపరచాలని ఎన్యూమరేషన్ బృందాలకు స్పష్టమైన సూచనలు చేయడం జరిగిందన్నారు. ముంపు కారణంగా దెబ్బతిన్న వాహనాలకు, ఇతర ఆస్తులకు ఇన్సూరెన్స్ పరిహారాన్ని అందించాలన్న లక్ష్యంతో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఇన్సూరెన్స్ ఫెసిలిటేషన్ సెంటర్ సెలవురోజులైన శని,ఆదివారాల్లో కూడా పనిచేసేలా చర్యలు తీసుకున్నామని, ఈ సెంటర్ తర్వాత కూడా యథాతథంగా సేవలందిస్తుందని, బాధితులు ఫెసిలిటేషన్ సెంటర్లో వారికి సంబంధించిన క్లెయిమ్‌లను సెటిల్‌చేసుకోవాలన్నారు. దాదాపు 20 ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు వారి పరిధిలో అప్పటికప్పుడే క్లెయిమ్‌లను సెటిల్ చేసి బాధితులకు సహకరించడం జరుగుతుందన్నారు. సింగ్ నగర్, వాంబే కాలనీ, భవానీపురం, పాయకాపురం, కండ్రిక, వైఎస్ఆర్ కాలనీ, రాజరాజేశ్వరిపేట ప్రాంతాల్లో మెప్మా, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అనుసంధానంతో అర్బన్ కంపెనీ యాప్ ద్వారా వివిధ సేవలను అందుబాటులో ఉంచినట్లు కలెక్టర్ వివరించారు. మెప్మా ఆర్పీలు, సిబ్బంది వారి పరిధిలోని స్వయంసహాయక సంఘాల సభ్యుల ఫోన్లలో యాప్‌ను ఇన్‌స్టాల్ చేసి అవసరమైన సేవలు పొందేందుకు రిజిస్ట్రేషన్ చేయించుకునేలా చేస్తున్నామన్నారు. ఈ రిక్వెస్ట్‌ల ఆధారంగా టెక్నీయిషన్లు స్వయంగా బాధితుల ఇళ్లకు వెళ్లి సేవలందిస్తున్నట్లు వివరించారు. ఎలక్ట్రీషియన్, ప్లంబర్, పెయింటర్, కార్పెంటర్, ఏసీ మెకానిక్, టీవీ టెక్నీషియన్ ఇలా వివిధ సేవలు అందిస్తున్నటు తెలిపారు. దాదాపు 200 మంది టెక్నీషియన్లు ఈ పనుల్లో నిమగ్నమయ్యారన్నారు. అవసరం మేరకు బయట ప్రాంతాల నుంచి కూడా టెక్నీషియన్లను రప్పించి సేవలందించేలా చర్యలు తీసుకున్నామన్నారు. పాడైన ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్ల విషయంలో ఆయా కంపెనీలు లేబర్ ఛార్జీల్లో పూర్తిగా, స్పేర్ పార్ట్స్‌లో 50 శాతం మేర రాయితీ కల్పిస్తూ సేవలందించేలా చేస్తున్నామని కలెక్టర్ సృజన వివరించారు. కలెక్టర్ సృజన వెంట విజయవాడ నార్త్ తహశీల్దార్ సీహెచ్ శిరీషా దేవి, ప్రత్యేక అధికారులు ఎ.హరికృష్ణ, భారతి, ఆర్ఐ జి.వరప్రసాద్ తదితరులు ఉన్నారు.

# తొలి తెలుగు ఆది కవయిత్రి మొల్ల







తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో మొల్ల కాంస్య విగ్రహాన్ని మైసూర్ మహారాజా, ఎంపీ, యదువీర కృష్ణదత్త చామరాజ వడియార్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ కుమ్మరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ తెలుగు జాతికి విలువైన రత్నం మొల్ల అని కొనియాడారు. నన్నయ్య ఆదికవి అయితే ఆదికవయిత్రి మొల్ల అని కీర్తించారు. తెలుగు సాహిత్య చరిత్రలో రచయిత్రి మొల్లకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. రామాయణాన్ని అచ్చ తెలుగులో సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో అనువదించిన మహా కవయిత్రి మొల్ల అని అన్నారు. మొల్లను ఆదర్శంగా తీసుకుని బాలికలు ఉన్నత చదువులు చదవాలని ఆకాంక్షించారు. బాలికల చదువు దేశానికే వెలుగని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. తెలుగు భాష గొప్పదని, అటువంటి తెలుగును భావితరాలకు అందించాలని ప్రతి ఒక్కరూ సంకల్పం చేసుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర కోరారు. మాతృభాషకు మొదటి ప్రాధాన్యత ఇచ్చినప్పుడే ఇది సాధ్యమవుతుందన్నారు. ప్రపంచదేశాల్లో ఇప్పటికీ మన తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలు నిలబడ్డాయంటే దానికి కారణం రామాయణం ఒక్కటే అని అన్నారు. చేతివృత్తులు, కులవృత్తులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మహా కవయిత్రి మొల్ల మన తెలుగు రచయిత కావడం మన అదృష్టమన్నారు. మైసూర్ మహరాజా, ఎంపీ, యదువీర కృష్ణదత్త చామరాజ వడియార్ మాట్లాడుతూ ఎన్నో శతాబ్ధాల నుండి కన్నడ, ఆంధ్ర రాష్ట్రాలకు సన్నిహిత సంభందాలు ఉన్నాయని గుర్తుచేశారు. తెలుగు కవయిత్రి మొల్ల ఒక ధీరవనిత అని కొనియాడారు. నాటి కాలంలో రాజాస్థానాల అండ లేకుండ ఒక కావ్యం రాయలేరని, కాని మొల్ల ఏ రాజాస్థానం అండ లేకుండ అచ్చతెలుగులో రామాయణం రచించి ఆ శ్రీ రాముడికే అంకితమిచ్చారన్నారు. శ్రీ కృష్ణదేవరాయల కాలం నుండి రెండు రాష్ట్రాల మధ్య మంచి మైత్రీ కొనసాగుతుందన్నారు. మైసూర్ ఆస్థానంలో ఎందరో తెలుగు వారు వివిధ పదవులు అలంకరించారన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య తెలుగు సంతతి వాడని ఆయన గురించి తెలియని భారతీయుడు ఉండడన్నారు. తెలుగు రాష్ట్రంలో కుమ్మరి శాలివాహన సంఘ అభివృద్ధికి ఐలాపురం వెంకయ్య విశేష కృషి చేస్తున్నాడన్నారు. కార్యక్రమంలో ఎంఎల్సీలు దువ్వారపు రామారావు, కె.ఎస్. లక్ష్మణరావు, ఎమ్మెల్యేలు మండలి బుద్ధ ప్రసాద్, గద్దే రామ్మోహన్, యార్లగడ్డ వెంకట్రావ్, కమ్మరి శాలివాహన సంఘ ప్రముఖులు ప్రసంగించారు. అనంతరం నిర్వాకులు మంత్రి కొల్లు రవీంద్ర, అతిథులను ఘనంగా సత్కరించారు. జారీ చేసినవారు : సంచాలకులు, సమాచార, పౌర సంబంధాల శాఖ, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.

# విద్యార్థి దశలోనే రాజకీయాలపై అవగాహన కలిగి ఉండాలి



హనుమాన్ జంక్షన్: సెప్టెంబర్ 14 ప్రజాస్వామ్య మూలాలను పటిష్టం చేయడంతో పాటు పార్లమెంటు పనితీరుపై విద్యార్థి లోకం మరింత అవగాహన కలిగి ఉండేందుకు యూత్ పార్లమెంట్ కార్యక్రమం వీలు కల్పిస్తుందని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ అన్నారు.శనివారం బాపులపాడు మండలం వేలేరు గ్రామంలో ని జవహర్ నవోదయ విద్యాలయ లో 26వ యూత్ పార్లమెంట్ పోటీలు నిర్వహించారు . ఈ కార్యక్రమానికి గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ముందుగా పాఠశాల స్థలదాత దోనవల్లి గురునాథం, బాలమ్మ దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . అనంతరం పాఠశాల ప్రాంగణం లో శాస్త్రవేత్తల విగ్రహాలతో ఏర్పాటు చేసిన గ్యాలరీని ప్రారంభించారు. వన మహోత్సవం లో భాగంగా పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. పార్లమెంట్ సమావేశాలు జరిగే తీరు, పలు అంశాలపై చర్చలు జరిగే విధానాన్ని ఈసందర్భంగా విద్యార్థులు కళ్ళకు కట్టినట్లు చూపించారు. ప్రతిపక్షాల ప్రశ్నలకు ప్రధానమంత్రి చక్కగా సమాధానాలు ఇచ్చారు. మధ్య మధ్యలో చర్చలు పక్కదారి పడుతుండగా స్పీకర్ సభను అదుపులోకి తీసుకువచ్చిన తీరు అసలైన పార్లమెంట్ చర్చను తలపించింది. దేశవ్యాప్తంగా 88 నవోదయ పాఠశాలలు పాల్గొంటున్న ఈపోటీల్లో విజేతలకు న్యూడిల్లి లో బహుమతులు అందచేస్తారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ ప్రజాస్వామ్య మూలాలను బలోపేతం చేయడం, క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించడం, పార్లమెంటు పనితీరు సభ్యుల ప్రవర్తన గురించి విద్యార్థులకు అవగాహన కల్పించటానికి ఈ కార్యక్రమం ఉపకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల పార్లమెంటు గురించి పూర్తి అవగాహన వస్తుందన్నారు. దృఢసంకల్పం, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని పట్టుదలతో విద్యార్థిలోకం విజయ తీరాలకు చేరాలని యార్లగడ్డ పిలుపునిచ్చారు. భవిష్యత్తులో తాము ఏమి కావాలనుకుంటున్నారో విద్యార్థి దశలోనే నిర్ణయించుకుని కలలను సాకారం చేసుకోవాలన్నారు. విద్యార్థుల యూత్ పార్లమెంట్ కార్యక్రమం ఆకట్టుకుందన్నారు. ఇందులో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులను యార్లగడ్డ అభినందించారు. ఈ కార్య్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, కార్యక్రమ పర్యవేక్షకులు ఉపాధ్యాయులు నటరాజు, టీడీపీ నాయకులు మూల్పూరి సాయి కళ్యాణి , వేములపల్లి శ్రీనివాసరావు , ఆళ్ళ వెంకట గోపాల కృష్ణ , దుట్టా శివన్నారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.



జెట్టి వారి వీధి 30 సంవత్సరాల నుండి వినాయక చవితి సందర్భంగా విగ్రహం ఎలకలుకుతున్నారు ఈరోజు వనమాలతో స్వామివారిని అలంకరించి డెకరేషన్ చేశారు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు వివిధ రకాల ప్రసాదాల తో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## అకాల వరదలతో రోడ్డును పడ్డ ఏడు కుటుంబాలు

తిండి లేక.. ఆరోగ్య సమస్యలతో పిల్లాపాపలతో అల్లాడుతున్న కుటుంబాలను ఆదుకోండి ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా విజయవాడకు అకాల వరద రావడంతో ఎన్నో జీవితాలు అతలాకుతలమై పోయాయి. విజయవాడ పాయకాపురం కు చెందిన ఏడు కుటుంబాలు ఇప్పటికీ కడు దయనీయ పరిస్థితిలో ఉన్నాయి. వారిని సహృదయంతో ఆదుకునేందుకు దాతలు ముందుకు వస్తారని ఆశిస్తున్నాం. తిండి లేక.. ఆరోగ్య సమస్యలతో చిన్నపిల్లలతో ఇబ్బంది పడుతున్న ఏడు కుటుంబాలను ఆదుకునేందుకు మీ వంతు సహాయం అందిస్తారని చిరు ప్రయత్నం గా అభ్యర్థిస్తున్నాను.. దాతలు ఎవరైనా సహకరించాలనుకుంటే ఈ క్రింది ఫోన్ పే గూగుల్ పే నెంబర్లకు మనీ పంపగలరు. ఫోన్ పే నెంబర్ ... 7993982397 గూగుల్ పే నెంబర్ 8463941988

# లోక్ అదాలత్ లో 126 కేసులు పరిష్కారం...జడ్జి ఎం శైలజ...



మైలవరం, మైలవరం 14 సెప్టెంబర్ దేశవ్యాప్తంగా జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా శనివారం మైలవరం కోర్టు పరిధి అదాలత్ లో 126 కేసులు పరిష్కారమయ్యాయి అని మైలవరం న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జడ్జి ఎం శైలజ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీ పడటానికి అవకాశం ఉన్న సివిల్, క్రిమినల్, మనోవర్తి, బ్యాంక్ కేసులు పరిష్కారం చేసుకొని తద్వారా సమయం డబ్బు ఆదా చేసుకోవచ్చు అని జడ్జి ఎం శైలజ తెలిపారు.కోర్టు హాల్లో జరిగిన ఈ న్యాయ సదస్సులో మైలవరం బార్ అసోసియేషన్ కార్యదర్శి వీటి కిషోర్, సీనియర్ న్యాయవాదులు ఎస్ వి కే సత్యనారాయణ రావు, పజ్జూరి రామకృష్ణ, బుద్ధవరపు వెంకట్రావు, ఎం శరత్ బాబు, ఎం తనూజ్ మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ దాడి చంద్రశేఖర్, మైలవరం, రెడ్డిగూడెం, జి కొండూరు ఎస్సైలు కే సుధాకర్, బి మోహన్ రావు, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు...

# ఎమ్మెల్సీ హరి ప్రసాద్ ను కలిసిన జనసేన నేతలు



మంగళగిరి మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ ని, గుడివాడ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు సందు పవన్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా గుడివాడ నాయకులు కలిశారు. ఉమ్మడి కృష్ణా జిల్లా కార్యదర్శి కొదమల గంగాధర్ , గుడ్లవల్లేరు మండలం పార్టీ అధ్యక్షులు తోట చిన్నారి , ఉపాధ్యక్షులు చందన వెంకటరాజు తదితరులు కలిసిన వారిలో ఉన్నారు., ఈ సందర్భంగా నాయకులు నియోజకవర్గంలోని పరిస్థితులను, గతంలో మండల పార్టీ అధ్యక్షులు చిన్నారి గారిపై, జరిగిన దాడిని హరిప్రసాద్ కి వివరించారు. జిల్లా కార్యదర్శి కొదమల గంగాధరరావు, గతంలో వెలిగొండ డిప్యూటీ కమాండర్ గా పనిచేసే అనారోగ్య కారణం చేత తాను లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసిన సందర్భంగా అప్పటి ప్రభుత్వం తరపున తనకు నూజివీడు నియోజకవర్గ, ఆగిరిపల్లి మండలం, తాడేపల్లి చొప్పరమట్ల గ్రామంలో, రెండు ఎకరాల భూమిని ప్రభుత్వం తనకు కేటాయించినప్పటికీ నేటి వరకు కూడా ప్రభుత్వ అధికారులు తనకు కేటాయించిన భూమి తనకు అప్పగించలేదని దేవుడు వరమించిన పూజారి కనికరించలేదని సామెత మాదిరిగా తన పరిస్థితి ఉందని ఎమ్మెల్సీ గారికి వివరించి తమరి ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సమస్యను పరిష్కార మార్గం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు మండల జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ సి ఆర్ ఏ అర్హత పొందిన మదర్ తెరిసా ట్రస్ట్




మైలవరం కేంద్ర రక్షణ మరియు విదేశీ మంత్రిత్వశాఖ,గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి ఎఫ్ సి ఆర్ ఎ (పారెన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్) అర్హతను స్థానిక మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ పొందింది. ఎఫ్ సి ఆర్ ఏ మొదటి అమౌంట్ ని 200%వి% డాలర్స్ లో యుఎస్ఎ నుండి పేద వృద్దుల సహాయార్ధం పంపిన ఎన్నారై షేక్ క్వాజా మొయిద్దీన్ ని మదర్ థెరీసా చారిటబుల్ కార్యాలయం లో ట్రస్ట్ అధ్యక్షురాలు కోయ సుధ,సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా కోయ సుధ మట్లాడుతూ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సమాజిక సేవకు గుర్తింపుగా ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం నుండి నీతిఆయోగ్, 12ఏ, 80జి, సి ఎస్ ఆర్ వంటివాటిల్లో అర్హత పొంది టాక్స్ మినహాయింపు లభించిందని, ఇప్పుడు స్వచ్ఛంద సంస్థలకు అతిముఖ్యమైన ఎఫ్ సి ఆర్ ఏ గుర్తింపు వేల సంఖ్యలో మన రాష్ట్రంలో అప్లై చేసిన వారిలో మూడు సంస్థలకు మాత్రమే ఈ అర్హత లభించిందని,మూడింటిలో మారుమూల గ్రామంలో మైలవరంకు చెందిన మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ కి ఎఫ్సీఆర్ఏ గుర్తింపు రావడం గమనార్హం అని ఆమె అన్నారు ఈ సందర్భంగా మొదటి అమౌంట్ ని 200డాలర్స్ లో షేక్ క్వాజా యు ఎస్ ఏ నుండి వేసి సక్సెస్ చేసారని ఈ సందర్భంగా అమెరికా నుండి వచ్చిన ఆయనను ట్రస్ట్ కార్యాలయం లో సుధ అభినందించారు.ఈ కార్యక్రమం లో ట్రస్ట్ కోశాధికారి ద్రోణవల్లి విజయలక్ష్మి, సభ్యులు కాసుల నాగమణి,అరుణ,హైమావతి పాల్గొన్నారు

# వినాయక చవితి వేడుకల్లో మెగా రక్తదాన శిబిరం



రాయదుర్గం ప్రతినిధి సెప్టెంబర్ 14 రాయదుర్గం దగ్గర శ్రీ వరసిద్ధి వినాయక చవితి ఉత్సవా కమిటీ ఆధ్వర్యం లో కనేకల్లు మాల్యం గ్రామ ప్రజల సహకారంతో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరంలో దాదాపు 30 మంది యువకులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాంతి , మాట్లాడుతూ పండగ అంటే మనం జరుపుకోవడం కాదు మన చుట్టూ ఉన్న వారికి ఆపదలో ఆదుకోవడం అనే నిదానంతో ఈ యొక్క మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము మనీ మాట్లాడుతూ మన రక్తదానం మరొకరు ప్రాణదానం అనే నినాదంతో ఈ యొక్క కార్యక్రమం చేయడం జరిగింది ఓబులప్ప మాట్లాడుతూ ఈ యొక్క రక్తాన్ని అనంతపూర్ లో ఉన్న రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకుకు ఇవ్వడం జరిగింది ముఖ్యంగా తలసేమియా చిన్నారులకు మరియు డయాలసిస్ బాధ్యతలకు ఈ యొక్క రక్తాన్ని ఇవ్వడం జరిగింది భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో చేస్తామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శాంతి, మనీ, ఓబులప్ప, మరియు రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఏపీలో పెన్షన్లు పెరిగాయ్.. జీవో జారీ చేసిన ప్రభుత్వం

అవును.. అటు సంతకం.. ఇటు శుభవార్త..! ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. సీఎంగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే పెన్షన్ల పెంపుపై మూడో సంతకం చేశారు. అన్నట్లుగానే మరుసటి రోజే పెన్షన్ పెంపుపై ప్రభుత్వం అధికారికంగా జీవో కూడా రిలీజ్ చేసింది. దీంతో పెన్షన్ దారుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. పేదల పింఛన్ మొత్తాన్ని రూ.3వేల నుంచి ఒకేసారి రూ.4వేలకు పెంచారు. చంద్రబాబు తన మూడో సంతకాన్ని ఈ ఫైలుపైనే చేశారు. 2019లోనే చంద్రబాబు పింఛను రూ.2వేలు చేశారు. దీనిని 3వేలకు పెంచుతామని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్... 'విడతలవారీ' పాట పాడిన సంగతి తెలిసిందే. ఏటా రూ.250చొప్పున పెంచుతూ... ఐదేళ్లలో రూ.3వేలు చేశారు. కాగా... చంద్రబాబు ఇప్పుడు ఒకే విడతలో రూ. వెయ్యి పెంచేశారు. "దీనివల్ల 66లక్షల మందికి లబ్ధి చేకూరుతుంది. మేం అధికారంలోకి వస్తే ఏప్రిల్ నుంచే పెరిగిన పింఛను అమలుచేస్తామని... ఈ మొత్తాన్ని కూడా కలిపి జూలైలో రూ.7వేలు ఇస్తామని చెప్పాం. దీనిప్రకారం... జూలైలో ఈ 3నెలల బకాయి 3వేలు, పెరిగిన పింఛను రూ.4వేలు కలిపి మొత్తం 7వేలు అందుతాయి. అలాగే దివ్యాంగుల పింఛను రూ.4వేల నుంచి 6 వేలకు పెంచుతున్నాం. వారికి బకాయిలతో కలిపి జూలైలో రూ.12 వేలు అందుతుంది" అని చంద్రబాబు వివరించారు.

# స్కీములను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలనే ప్రతిపాదనను మానుకోవాలి

**– ప్రభుత్వమే బోర్డ్ ద్వారా సంక్షేమ పథకాలు కార్మికులకు అందజేయాలి**

**– సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి**




ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 14 : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో గల నేతాజీ చౌక్ లో భవన నిర్మాణ కార్మికుల అడ్డాలో జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర పిలుపులో భాగంగా సంతకాల సేకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవెుల్ల కిరణ్ మాట్లాడుతూ..తెలంగాణ భవన నిర్మాణము మరియు ఇతర నిర్మాణ కార్మికుల బోర్డు అమలు చేస్తున్న స్కీములను సహజ మరణం ప్రమాదవశాత్తు మరణం పాక్షిక అంగవైకల్యం శాశ్వత అంగవైకల్యం ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పడం ద్వారా వెల్ఫేర్ బోర్డు నిధులను ఈరోజు ప్రైవేటుపరం చేయడానికి చేస్తున్న ఆలోచనలను ఉపసంహరించుకోవాలని వెల్ఫేర్ బోర్డు పటిష్ట పరచాలని డిమాండ్ చేస్తూ సంతకాల సేకరణ చేపట్టి ముఖ్యమంత్రికి వినత పత్రం రూపంలో అందజేయడం జరుగుతుం దని అన్నారు. కార్మికుల అనేక పోరాటాల ద్వారా సాధిం చుకున్న 1979 వలస కార్మిక చట్టాన్ని 1996 కేంద్ర భవన నిర్మాణ కార్మిక చట్టాన్ని నిర్వీర్యం చేసే దిశగా విధానాలను రూపొందించడం సబబు కాదన్నారు. ప్రమాదవశాత్తు సహ జంగా మరణించిన భవన నిర్మాణ కార్మిక కుటుంబాలకు 10 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాల న్నారు. 65 సంవత్సరాలు నిండిన కార్మికులకు ప్రతి నెల 10 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలి. దహన సంస్కారాలు ప్రసూతి కానుక పెళ్ళికానుకను లక్ష రూపాయలకు పెంచాలి. 2009 సంవత్సరంలో ఇచ్చిన వెల్ఫేర్ బోర్డు కార్డులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన రెన్యువల్ చేయాలి. వెల్ఫేర్ బోర్డు నిధు లను ఇతర కార్యక్రమాలకు మళ్లించొద్దు. బోర్డు అడ్వైజరీ కమిటీని కార్మిక సంఘాల భాగస్వామ్యంతో ఏర్పాటు చేసి పరిరక్షించాలి. జిల్లా కేంద్రంలోని సెంట్రల్ గార్డెన్స్ లో 16వ తేదీన రౌండ్ టేబుల్ సమావేశాన్ని 18వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నాము.వెల్ఫేర్ బోర్డు పరిరక్షణ కోసం ప్రభుత్వం తీసుకుం టున్న అనాలోచిత నిర్ణయాలకు వ్యతిరేకంగా జరిగే ఈ పోరాటాలలో భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపు నిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న, ఐ.ఎఫ్.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ నారాయణ, జిల్లా నాయకులు సుభాష్,నర్సింగ్,దేవిదాస్, మారితి, టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్ సింగ్, సహాయ కార్యదర్శి ఉమ్రే నితిన్, ఉపాధ్యక్షులు సర్కలే రాజు,సీఐటీ యూ నాయకులు అశోక్,విట్టల్,బాగువన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయులకు సన్మానం




ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 14 : ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజశేఖర్ తో సహా 14 మంది టీచర్స్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఈరోజు బజార్ హత్నూర్ మదల్ స్కూల్ లో 12 సంవత్సరాలకు పైగా సేవలు అందించి బదిలీపై వెళ్తున్న ప్రిన్సిపాల్ రాజశేఖర్ కి మరియు తోటి టీచర్లకు సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల కన్వీనర్ పోరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతీ రంగంలో అందరికీ గురువు కీలకంగా ఉంటారు. కానీ అన్ని రంగాలలో ఉపాధ్యాయ వృత్తి అనేది అత్యుత్తమ మైనది. సమాజంలో ఉపాధ్యాయులకు దక్కిన గౌరవం మరెవ్వరికీ దక్కదని పేర్కొన్నారు. వృత్తి పట్ల బాధ్యత అంకిత భావం ఉన్నతాధికారుల పట్ల విధేయత కలిగి ఉన్నటువంటి ఉద్యో గులు ఏ ప్రదేశంలో విధులు నిర్వహించిన సంతృప్తికరమైన జీవితం గడుపుతారు. ఉపాధ్యాయులు ఏ స్కూల్ వెళ్లిన సమయపాలన పాటిస్తూ, అంకితభావంతో విధులు నిర్వ హించాలి. ఉత్తమ విద్య బోధన తోనే ఉపాధ్యాయులు ప్రత్యేక గుర్తింపు పొందుతారని తెలియజేశారు. నేను చూసిన అనేక సందర్భాల్లో మోడల్ స్కూల్ దారి గురించి, ఉపాధ్యా యులు వివిధ సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ, ప్రతిసారీ సందర్భానికి చేరుకున్నారు. ఒక వ్యక్తి జీవితంలో టీచర్స్ పోషించే పాత్రను ప్రశంసిస్తూ వారి అద్భుతమైన పనిని అభినందించారు .మాజీ ఎంపిటిసి సొంటకే గజానంద్ మాట్లాడుతు బజార్ హత్నూర్ మండలానికి గతా 12 సంవత్సరాలు విద్యాబుద్ధులు నేర్పి టీచర్స్ కీ నేను సన్మానం చేయడం నాకు దక్కిన అరుదైన గౌరవం లభించింది కొన్నియడారు. విద్యార్థులారా మనకు తల్లిదండ్రుల తర్వాత గురువులే ప్రధానం తల్లిదండ్రులు జన్మనిస్తే గురువులు వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తారు. గురువులు ఎప్పుడూ తమ యొక్క విద్యార్థులు చాలా ఉన్నతంగా ఎదగాలనే కోరుకుంటారు. టీచర్స్ మనలోని అజ్ఞానాన్ని తొలగించి, మన జీవితాల్లో వెలుగులు నింపుతారు. అటువంటి టీచర్స్ ఏక్కడ విధులు నిర్వహించిన టీచర్స్ పిల్లల స్థాయికి తగ్గట్టుగా ఆటపాటలచే సులభంగా అర్థమయ్యే రీతిలో బోధన చేసి, పిల్లల బంగారు భవిష్యత్తును తీర్చి దిదుతారు. ఆని నేను ఆశిస్తున్న. పిల్లలకు జీవిత విలువలు గురువులు నేర్పు తారు, గురువులు దైవసమానులు ఉపాధ్యాయులే జాతి నిర్మాతలు వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి భాధ్యత మాజీ ఎంపీటీసీ సభ్యునీగా ఈ సన్మాన గ్రహీతలకు నేను ఉండి మా మండలనికి సేవ చేసిన ఉపాధ్యాయులకు సన్మానం చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను. విద్యార్థులను తోటి టీచర్ మరియు వచిన్న మండల కన్వీనర్ మాజి ఎంపీటీసీ, చెర్మెన్ లను ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ మాట్లాడుతూ,సాధారణ యుగం గడిచేకొద్దీ, ఒక దేశం యొక్క భవిష్యత్తు దాని పిల్లల చేతుల్లో ఉంది మరియు ఉపాధ్యాయులు మార్గదర్శకులుగా విద్యార్థులను భవిష్యత్తు నాయకులుగా తీర్చిదిద్దగలరు. భారతదేశ విధిని ఆకృతి చేస్తాయి. ఉపాధ్యాయులు మన వృత్తిలో మరియు వ్యాపా రంలో విజయం సాధించడంలో సహాయపడటం ద్వారా మన జీవితంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తారు. మంచి మానవు లుగా, సమాజంలో మంచి సభ్యుడిగా మరియు దేశానికి ఆదర్శవంతమైన పౌరుడిగా మారడానికి అవి మనకు సహాయపడతాయి అని అన్నారు. మీరు కొన్ని సంవత్సరాల నుంచీ మకు ఉన్నా ఆత్మీయతను ఎప్పుడు మర్చిపోలేము. ఇక్కడ వచ్చిన అందరికీ నా తరపున ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో మాజీ స్కూల్ చైర్మన్ జామ్ సింగ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు సొంటకే గజానంద్, పండు మురళీ, పెందూర్ ఈశ్వర, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ప్రజల దృష్టి మళ్లించేందుకే దాడులు

హైదరాబాద్ సిటీ/మియాపూర్, సెప్టెంబరు 14 "రాష్ట్రంలో రోజుకో అంశంతో ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారు.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మరిచి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారు.. ఇందులో భాగంగానే తమ ఎమ్మెల్యేలపై దాడులూ చేయిస్తున్నారు" అని కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. శాంతిభద్రతలను కాపాడలేని అసమర్థ, చేతకాని సీఎం రేవంత్‌రెడ్డి అని విమర్శించారు. శనివారం అమెరికా నుంచి హైదరాబాద్ వచ్చిన కేటీఆర్.. కొండాపూర్‌లోని కౌశిక్‌రెడ్డి ఇంటికి వెళ్లారు. అరికెపూడి గాంధీ, కౌశిక్‌రెడ్డి మధ్య వివాదం, కౌశిక్‌రెడ్డి ఇంటిపై గాంధీ అనుచరుల దాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 9 నెలలుగా హెడ్‌లైన్ మేనేజ్‌మెంట్ నడుస్తోందని విమర్శించారు. హామీల అమలును దాటవేస్తూ పాలకులు గారడీ మాటలు చెబుతున్నారని విమర్శించారు పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలకు దమ్ముంటే రాజీనామా చేసి, మళ్లీ పోటీ చేయాలన్న కౌశిక్‌రెడ్డి మాటల్లో తప్పేముందని ప్రశ్నించారు. కోర్టు తీర్పు వస్తే తమ పదవులు పోతాయని పార్టీ మారిన ఎమ్మెల్యేలు వణికిపోతున్నారని ఎద్దేవా చేశారు. ఆ భయంతోనే రేవంత్‌రెడ్డికి తొత్తులుగా ఉన్న వారు తమపై దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి వంటి దౌర్భగ్యపు, చరిత్రహీన సీఎంను గతంలో ఎప్పుడూ చూడలేదని, పోలీసుల ఎస్కార్ట్‌తో ఓ ఎమ్మెల్యే ఇంటిపై దాడికి పాల్పడతారా? ఇదెక్కడి దుష్ట సంప్రదాయమని మండిపడ్డారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ

బాన్సువాడ ( మన వెలుగు ) సెప్టెంబర్ 14 : పట్టణంలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లను శనివారం జిల్లా ఎస్పీ సింధు శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా సింధు శర్మ మాట్లాడుతూ...ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం వేడుకలు నిర్వహించుకోవాలని, గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ వెల్లడించారు. పట్టణంలోని వివిధ కాలనీలలో ఉన్న రూట్ మ్యాప్ లపై చర్చించి తగు సూచనలు చేశారు. హౌఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ ఆఫీసర్ డిఎస్పి సత్యనారాయణ, టౌన్ ఎస్ హెచ్ ఓహౌతదితరులు పాల్గొన్నారు.



# సీతారాం ఏచూరి మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు



భద్రాద్రి కొత్తగూడెం ( మన వెలుగు ) సెప్టెంబర్ 14 : బూర్గంపాడు మండలం, లక్ష్మీపురంలో శనివారం బూర్గం పాడు సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం సంతాప సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి మాట్లాడుతూ.. పీడిత ప్రజల సంక్షేమం కోసం జీవితాన్ని అంకితం చేశారని దేశ రాజకీయాల్లో వామపక్ష నేతగా అత్యంత కీలక పాత్ర పోషించిన సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మూడుసార్లు జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారని వారు మరణించడం అత్యంత బాధాకరమైన విషయమని, ఆయన మృతి పీడిత ప్రజలం దరికి తీరని లోటు అని అన్నారు వామపక్ష భావజాలంతో 1974లో విద్యార్థి నాయకుడిగా జాతీయ స్థాయికి ఎదిగారని కేంద్రం రాజకీయాల్లో 85లో ప్రవేశించి అంచెలంచెలుగా ఎదిగి దేశాన్ని ప్రభావితం చేసే నాయకుడిగా నిలిచారని మేధావిగా, ఆర్థికవేత్తగా, ,రాజకీయ విశ్లేషకుడిగా,రాజ్యసభ సభ్యుడిగా నిరంతరం పేద ప్రజల పక్షం వహించారు. ఏచూరి, వ్యవసాయ కార్మికులు రైతులు కార్మిక వర్గానికి శ్రామిక ప్రజానీకానికి చిన్న సన్న గారు వ్యాపారస్తుల ప్రజల పక్షాన నిలిచి జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారని వామపక్ష పిడిత ప్రజల గొంతుక గా నిలబడిన ఏచూరిగాకి సిపిఎం పార్టీ తరపున ఘన నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కో కన్వీనర్ గుంటుక కృష్ణ బాలరాజు సాయి అశోక్ రామయ్య రమేష్ వెంకటేశ్వర్లు ప్రదీప్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# "స్వభావ స్వచ్ఛత, సంస్కార స్వచ్ఛత" ఇతివృత్తంగా స్వచ్ఛతా హి సేవ 2024

- స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఎండి గంధం చంద్రుడు
- రాష్ట్ర స్థాయిలో భాగస్వామ్య సంస్థలతో హైబ్రీడ్ విధానంలో సన్నాహక సమావేశం
- సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 1 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పక్షం రోజుల కార్యక్రమాలు
- అక్టోబరు 2 గాంధీ జయంతి వేళ జాతిపితకు నివాళి అర్పిస్తూ ముగింపు వేడుకలు
- ంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల సంయిక్త భాగస్వామ్యం
- రాష్ట్ర స్థాయి నోడల్ ఏజెన్సీగా స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్



స్వచ్ఛ భారత్ దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛతా హి సేవ 2024 నిర్వహిస్తున్నామని స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఎండి గంధం చంద్రుడు తెలిపారు. మహాత్మా గాంధీ వారసత్వాన్ని గౌరవిస్తూ, స్వచ్ఛతను మన జీవన విధానంగా మార్చుకునేలా సమష్టిగా ముందడుగు వేయవలసిన అవశ్యకత ఉందన్నారు. రాష్ట్ర స్థాయిలో భాగస్వామ్య సంస్థలతో శనివారం హైబ్రీడ్ విధానంలో ఉన్నత స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గంధం చంద్రుడు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్ పదో వార్షికోత్సవం, స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం ఏడు వసంతాలు పూర్తి చేసుకున్న తరుణంలో ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచి పోతుందన్నారు. మహాత్ముడి జయంతి వేళ ప్రతి సంవత్సరం అక్టోబర్ 2వ తేదీని స్వచ్ఛ భారత్ దివస్‌గా పాటిస్తున్నామన్నారు. "స్వభావ స్వచ్ఛత, సంస్కార స్వచ్ఛత" ఇతివృత్తంగా స్వచ్ఛతా హి సేవ 2024ను నిర్వహించుకుంటున్నామన్నారు. రాష్ట్ర మంతటా పరిశుభ్రతకు సంబంధించిన కార్యకలాపాల్లో సమష్టి కార్యాచరణ, పౌరులలో భాగస్వామ్య స్ఫూర్తిని పునరుద్ధరించటమే ధ్యేయంగా ముందడుగు వేస్తున్నామన్నారు. సమాజం మొత్తాన్ని భాగస్వాములను చేసేలా పక్షం రోజుల పాటు మూడు ప్రధాన అంశాలపై ఆధారపడి ఈ కార్యక్రమం కొనసాగుతుందని గంధం చంద్రుడు పేర్కొన్నారు. స్వచ్ఛతా కీ భాగీదారి విభాగంలో తగిన ప్రచారంతో ప్రజల భాగస్వామ్యాన్ని, అవగాహనను ప్రోత్సహించడానికి మారథాన్‌లు, సైక్లోథాన్‌లు, మానవ గొలుసులు నిర్వహిస్తామన్నారు. మొక్కల పెంపకంతో పాటు ఇతర సుందరీకరణ పనులు చేపట్టవలసి ఉందన్నారు. స్వచ్ఛత లక్షిత్ ఏకాయి – సంపూర్ణ స్వచ్ఛత విభాగంలో అధిక జనసాంద్రత కలిగిన ప్రదేశాలలో సామూహిక పరిశుభ్రత కార్యక్రమాలు చేపడుతూ, పరిశుభ్రత లక్ష్య సాధన కోసం ప్రత్యేకించి ఒక ప్రాంతాన్ని లేదా పారిశుధ్య సమస్యను ఎంపిక చేసుకుని దానికి పరిష్కారాన్ని చూపుతామన్నారు. సఫాయిమిత్ర సురక్ష విభాగంలో పారిశుధ్య కార్మికులు, వారి కుటుంబాల సంక్షేమం, గౌరవాన్ని కాపాడేలా విభిన్న కార్యక్రమాలు చేపడతామన్నారు. ఆరోగ్యశిబిరాల నిర్వహణ, సంక్షేమ పథకాల లబ్దికి ఏకగవాక్ష విధానాన్ని అమలు చేయటం వంటివి ఉంటాయన్నారు. వారికి ప్రత్యేకంగా భద్రతా శిక్షణలు పిపిఇ కిట్లు అందిస్తామన్నారు. పరిశుభ్రతను కాపాడే క్రమంలో పౌర భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిన ఆవశ్యకత ఉందన్నారు. రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలు సంయిక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ రాష్ట్ర స్థాయి నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుందని గంధం చంద్రుడు వివరించారు. పక్షం పాటు ప్రతి రోజు ఇలా : స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా ఈనెల 17న మానవహారం, పరిశుభ్రతపై మెగా డ్రైవ్, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఆరోగ్య సంరక్షణ సేవలు, 18న స్వచ్ఛత పరుగులు, బ్లీచింగ్, దోమల నివారణ మందులు పిచికారీ, నీరు నిలిచిపోయే ప్రదేశాలను శుభ్ర పరచడం, పారిశుధ్య కార్మికులకు ప్రథమచికిత్స శిక్షణ, 19న ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, బహిరంగ ప్రదేశాల్లో స్వచ్ఛత ప్రతిజ్ఞలు, డంప్‌ల గుర్తింపు తొలగింపు, పారిశుధ్య కార్మికుల గుర్తించి వారిని మంజూరైన పథకాలతో అనుసంధానం ఉంటుంది. 20న మొక్కల పెంపకం, 21న అవగాహన ప్రచారాలు, ర్యాలీ లు, పరిశుభ్రత డ్రైవ్, పార్కుల శుభ్రపరచడం, నిర్వహణ, అభివృద్ధి, పీపీఈ కిట్‌లు, సేఫ్టీ గేర్లు పంపిణీ నిర్వహిస్తారు. 22న మిషన్ లైఫ్ ప్రచారాలు, కాలువలు, డ్రైన్లను శుభ్రపరచడం, పారిశుధ్య కార్మికులు, వారి కుటుంబాలకు ఆరోగ్య పరీక్షలు చేయిస్తారు.

23న వర్షపు నీటి నిల్వ, నిర్మాణాల నిర్వహణపై అవగాహన కార్యక్రమాలు, రహదారుల శుభ్రత, 24న తాగునీటి నిర్మాణాల శుభ్రత, నిర్వహణపై అవగాహన ప్రచారాలు, నీటి నమూనాలను పరీక్షించడం, భద్రత, వ్యక్తిగతరక్షణపై సఫాయి మిత్ర లు వారి కుటుంబాలకు అవగాహన కార్యక్రమాలు ఉంటాయి. 25న వీధినాటకాలు, మార్కెట్ ప్రాంతాలను శుభ్రపరచడం, 26న అవాంఛిత యాప్‌లను క్లియర్ చేయడం, సైబర్, డిజిటల్ స్వచ్ఛత, సంస్థాగత భవనాలు శుభ్రపరచడం, పిల్లల సంరక్షణ కార్యక్రమాలు, చేపడతారు. 27న గ్రామ, వార్డుసభల నిర్వహణ, ప్రభుత్వ ఖాళీస్థలాల సుందరీకరణ, టూరిస్ట్ పాయింట్లు, వీధుల పరిశుభ్రత డ్రైవ్‌లు, 28న సాలిడ్ వేస్ట్ మెనేజ్మెంట్ ఆస్తుల సుందరీకరణ, పునర్వినియోగానికి పనికొచ్చే ఇ–వ్యర్థాలసేకరణ, 29న చెత్తను సృష్టించే ఆర్ట్ శానిటేషన్ పార్కులపై అవగాహన, అభయారణ్యాలు, జూ ప్రాంతాలు, బీచ్‌లు శుభ్రపరచడం, 30న మూలాల విభజన, రీసైక్లింగ్ పద్ధతులు, కంపోస్టింగ్‌పై ప్రదర్శనలు, కమ్యూనిటీ బేస్డ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ అవగాహన డ్రైవ్‌లు, ఆరోగ్యబీమా నమోదులో సహకారం వంటి కార్యకలాపాలు ఉంటాయి. అక్టోబరు 1న విద్యాసంస్థల్లో స్వచ్ఛ హ్యాకథాన్ల నిర్వహణ, పబ్లిక్ టాయిలెట్స్ శుభ్రపరచడం, శానిటేషన్ కార్మికులు, ఇతరుల గుర్తింపు, సన్మాన కార్యక్రమాలు చేపడతారు.

# స్వర్గీయ తలారి రామకృష్ణ భౌతిక కాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.



కుమారుడు డాక్టర్ సుదేష్ బాబు కుటుంబ సభ్యులను పరామర్శించిన నేతలు అనారోగ్య సమస్యలతో మరణించిన దివంగత తలారి రామకృష్ణ భౌతిక కాయానికి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు,జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, పలువురు ఎన్ డి ఏ నాయకులు పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం కుమారుడు ప్రముఖ వైద్యులు డాక్టర్ సుదేష్ బాబు, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించిన నాయకులు వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా సమాజ శ్రేయస్సుకు రామకృష్ణ చేసిన సేవలను ఎమ్మెల్యే రాము ఇతర నాయకులు స్మరించుకున్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలిగి, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కలిగించాలని ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు. గుడివాడ పట్టణంలోని పలువురు ప్రముఖ వైద్యులు, పట్టణ ప్రముఖులు, పలు రాజకీయ పార్టీల నాయకులు, దివంగత రామకృష్ణ భౌతికకాయానికి పూలమాలలతో నివాళులర్పించారు.

# ఈనెల 17న రాధా రంగా మిత్రమండలికి చే మెడికల్ క్యాంపు



కలిదిండి ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలంలో శ్రీ నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా ఈనెల 17వ తారీఖున ఆంధ్ర తెలంగాణ రాధా రంగ మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వర సూపర్ స్పెషలటి హాస్పటల్ విజయవాడ వారి చే మెగా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కైకలూరునియోజకవర్గం తెలుగుదేశంపార్టీ నాయకులు కొడాలి వినోద్ కి ,ముదినేపల్లి మండలం బీజేపీ పార్టీ అధ్యక్షురాలు సత్యవోలు నాగలక్ష్మికి,ఆంధ్ర తెలంగాణ రాధ రంగా మిత్రమండలి అధ్యక్షులు పన్నాస పూర్ణ చంద్ర రావు (కాళ్లపాలెం బుజ్జి ),బీజేపీ సీనియర్ నాయకులు చిట్టూరి రవీంద్ర, కస ప్రభాకర్, గుండ్రల అయ్యప్ప, ఆటో యూనియన్ అధ్యక్షులు ఇసర్ల శ్రీను, జనసేన నాయకులు యడ్ల కృష్ణ, అందుగుల లల్లు, జగపతి, తదితరులు కలిసి ఈ నెల 17 జరిగే విజయవాడ స్వర హాస్పిటల్ వారిచే ఉచిత మెగా మెడికల్ క్యాంపు నకు ఆహ్వానించారు.

# ఆరోగ్యకరమైన బీట్‌రూట్ జ్యూస్!

ఆరోగ్యకరమైన మరియు వ్యాధి లేని జీవనానికి ఆరోగ్యకరమైన ఆహారం అవసరం. ఆరోగ్యకరమైన ఆహారం దాని పోషకాహార విలువ పరంగా సమతుల్యమైనది. ఇది శరీరానికి సరైన పనితీరుకు అవసరమైన అన్ని పోషకాలను అందిస్తుంది. అయితే, కొన్నిసార్లు శరీరానికి కొన్ని ప్రత్యేకమైన ఆహార అవసరాలు ఉంటాయి మరియు తదనుగుణంగా ఆహారాన్ని మార్చాలి. ఇది డైటీషియన్ లేదా నిపుణుడి పర్యవేక్షణలో చేయాలి మరియు చేయాలి. బీట్‌రూట్ ఒక ఉబ్బెత్తు మరియు తీపి రూట్ కూరగాయ, దానితో మనకు ప్రేమ-ద్వేషపూరిత సంబంధం ఉంది. అయినప్పటికీ, గత కొన్ని సంవత్సరాలుగా బీట్‌రూట్ సూపర్ ఫుడ్ స్థాయికి ఎదిగింది. పరిశోధకుల అభిప్రాయం ప్రకారం, బీట్‌రూట్ రసం ఆరోగ్యానికి చాలా మంచిది. ప్రతిరోజూ మీరు తప్పక తాగడానికి 8 కారణాలను ఇక్కడ చూడండి. బీట్‌రూట్ రసంలో నైట్రేట్లు ఉన్నాయి, ఇవి రక్తంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. నైట్రిక్ ఆక్సైడ్ రక్త నాళాలను విస్తృతం చేయడానికి మరియు విశ్రాంతి తీసుకోవడానికి సహాయపడుతుంది, దీని ఫలితంగా రక్తపోటు తగ్గుతుంది. ఒక పరిశోధన ప్రకారం, ప్రతిరోజూ 250 మి.లీ బీట్‌రూట్ రసం తాగినవారికి తక్కువ సిస్టోలిక్ మరియు డయాస్టొలిక్ రక్తపోటు ఉంటుంది. అధ్యయనాల ప్రకారం, చిత్తవైకల్యాన్ని నివారించడానికి లేదా నెమ్మదిగా చేయడానికి అధిక-నైట్రేట్ ఆహారం అవసరం.

వృద్ధులలో మెదడుకు రక్త ప్రవాహాన్ని పెంచడానికి మరియు నెమ్మదిగా అభిజ్ఞా క్షీణతకు నైట్రేట్లు సహాయపడతాయి. బీట్‌రూట్ రసం, నైట్రేట్ అధికంగా ఉండటం వల్ల, ఫ్రంటల్ లోబ్స్‌లో రక్త



ప్రవాహం పెరుగుతుంది. ఫ్రంటల్ లోబ్స్ అభిజ్ఞా ఆలోచన మరియు ప్రవర్తనతో సంబంధం కలిగి ఉంటాయి. బీట్‌రూట్ జ్యూస్‌లో కేలరీలు తక్కువగా ఉంటాయి మరియు కొవ్వు ఉండదు. అందువలన, ఇది ఉదయం స్మూతీ కోసం గొప్ప ఎంపిక. ఇది మీ రోజును ప్రారంభించడానికి తగినంత పోషకాలను మరియు శక్తిని పెంచుతుంది. బీట్రూట్లు పొటాషియం, ఖనిజ మరియు ఎలక్ట్రోలైట్ యొక్క మంచి మూలం, ఇవి నరాలు మరియు కండరాలు సరిగా పనిచేయడానికి సహాయపడతాయి. రోజూ బీట్‌రూట్ జ్యూస్ తాగడం పొటాషియం స్థాయిని సరైనదిగా ఉంచడానికి సహాయపడుతుంది.

క్యాన్సర్‌ను నివారిస్తుంది: బీట్రూట్లు నీటిలో కరిగే యాంటీఆక్సిడెంట్స్ అయిన బీటాలైన్ల నుండి వాటి గొప్ప రంగును పొందుతాయి. ఒక అధ్యయనం ప్రకారం, కొన్ని క్యాన్సర్ కణ తంతువులకు వ్యతిరేకంగా బీటాలైన్లకు కీమో-నివారణ సామర్థ్యాలు ఉన్నాయి. అవి శరీరంలోని అస్థిర కణాలను కనుగొని నాశనం చేయడానికి సహాయపడే ఫ్రీ రాడికల్ స్కావెంజర్స్.

కొలెస్ట్రాల్ ను తగ్గిస్తుంది: పేలవమైన ఆహారం, విషపూరిత పదార్థాలకు గురికావడం, అధికంగా మద్యం సేవించడం వల్ల మద్యపానరహిత కొవ్వు కాలేయ వ్యాధి వస్తుంది. బీట్‌రూట్‌లో ఉండే యాంటీఆక్సిడెంట్ బీటైన్ కాలేయంలోని కొవ్వు నిల్వలను నివారించడానికి లేదా తగ్గించడానికి సహాయపడుతుంది. ఇది కాలేయాన్ని టాక్సిన్స్ నుండి రక్షించడానికి కూడా సహాయపడుతుంది. అలాగే, బీట్‌రూట్‌లోని ఫైటోన్యూట్రియెంట్స్ కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి.

కండరాల శక్తిని మెరుగుపరుస్తుంది: 2015 లో నిర్వహించిన ఒక అధ్యయనం దుంప రసంలో నైట్రేట్ల అదనపు ప్రయోజనాలను సూచించింది. దుంప రసం తాగిన 2 గంటల తర్వాత గుండె వైఫల్యం ఉన్నవారు కండరాల శక్తిలో 13 శాతం పెరుగుదల అనుభవించారని ఇది చూపించింది. రోగనిరోధక వ్యవస్థ, ఆరోగ్యకరమైన ఎముకలు, దంతాలు మొదలైన వాటికి ఖనిజాలు అవసరం. బీట్‌రూట్ రసం ఇనుము, మెగ్నీషియం, మాంగనీస్, సోడియం, జింక్, రాగి మరియు సెలీనియంను అందిస్తుంది.

# బొప్పాయితో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు...

మెక్సికో ప్రాంతానికి చెందిన బొప్పాయి అనేక ఇతర ఉష్ణమండలాల్లో ప్రాచుర్యం పొందింది. మనదేశంలో బొప్పాయిని ప్రధానంగా ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, అస్సాం, బీహార్, పంజాబ్ తదితర రాష్ట్రాల్లో విరివిగా పండిస్తున్నారు. 2007 నాటికి ఆంధ్రప్రదేశ్ లో 3 వేల హెక్టార్ల విస్తీర్ణంలో సాగవుతున్నట్లు అంచనా. ముఖ్యంగా ఏపీలో కడప, తెలంగాణాలో ఆదిలాబాద్, మెదక్ జిల్లాల్లో ఎక్కువగా సాగుచేస్తున్నారు. బొప్పాయి తక్కువ కాలంలో కోతకు వచ్చే ముఖ్యమైన పండ్లతోట.





ఆంధ్రప్రదేశ్ లో కొన్ని ప్రాంతాల్లో పరందపుకాయ, పరమాత్ముని కాయ, మదన ఆనపకాయ అని అని కూడా బొప్పాయిని పిలుస్తుంటారు. బొప్పాయి పండులోవున్నన్ని విటమిన్లు మరెందులోను లేవంటారు వైద్యులు. ఈ పండును ఆహారంగా తీసుకుంటే ఆరోగ్యం చాలా బాగుంటుందంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఇందులో విటమిన్ "ఏ", విటమిన్ "బీ", విటమిన్ "సీ", విటమిన్ ''డీ''లు తగువోతాదులోనున్నాయి. తరచూ బొప్పాయిపండును ఆహారంగా తీసుకుంటుంటే శరీరానికి కావలసిన విటమిన్లు పుష్కలంగా లభిస్తాయి. ఇందులో పెప్సిన్ అనే పదార్థం ఉండటం వలన జీర్ణక్రియ సాఫీగా జరుగుతుంది. ఉదర సంబంధమైన జబ్బులను మటుమాయం చేసేందుకు బొప్పాయి పండు చాలా ఉపయోగకరంగా ఉంటుందంటున్నారు

# లవంగాలు వల్ల కలిగే ప్రయోజనాలు...



హవాన్ లేదా పూజలో, లవంగాలను నిప్పు పెట్టమని పండిట్ మిమ్మల్ని కోరినట్లు ఇది మీతో ఎన్నిసార్లు జరిగింది. లవంగాలకు ఆచారాలలో గొప్ప ప్రాముఖ్యత ఉంది మరియు తరచుగా ప్రజలు తమ ఇళ్లలో లవంగాలను కూడా కాల్చేస్తారు. ప్రార్థనలు మరియు పూజలు చేయకుండా ఇంట్లో లవంగాలు కాల్చడం గురించి మీరు ఎప్పుడైనా ఆలోచించారా? కొంతమంది దీనిని భయపెట్టేదిగా భావిస్తారు మరియు కొంతమంది దీనిని గాలిని శుద్ధి చేసే మార్గంగా భావిస్తారు. ఇంట్లో బే ఆకులను కాల్చడం వల్ల కలిగే ప్రయోజనాలు ఉన్నాయని మీరు తరచుగా వినే ఉంటారు, కాని ఈ రోజు మనం లవంగాలు కాల్చడం వల్ల కలిగే ప్రయోజనాలను మీకు చెప్పబోతున్నాం. ఈ వ్యాసంలో, మనం వాస్తుశాస్త్రం గురించి మాత్రమే కాకుండా శాస్త్రీయ ప్రయోజనాల గురించి కూడా మాట్లాడుతాము. లవంగాలను ఇంట్లో కాల్చడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి మేము మొదట వాస్తు నిపుణుడు రిద్ధి బహల్‌తో మాట్లాడాము. లవంగాన్ని కాల్చడం ఎందుకు శుభంగా భావిస్తారో ఆమె మాకు వివరంగా చెప్పారు. రిద్ధి బాహ్ల ప్రకారం, లవంగాలను కాల్చడం ఇంటి గాలిని శుద్ధి చేస్తుంది మరియు అంతే కాదు, బ్యాక్టీరియా కూడా నాశనం అవుతుంది. వాస్తు శాస్త్రంలో దీనికి ప్రాముఖ్యత ఇచ్చిందని ఆమె చెప్పారు. అదే సమయంలో, లవంగాల పొగను పీల్చుకుంటే అది కొంతవరకు రోగనిరోధక శక్తికి మేలు చేస్తుందని కూడా రిద్ధి చెప్పారు.

కపూర్ మరియు లవంగాలు, వాస్తు శాస్త్రం ప్రకారం, ఇంట్లో తలెత్తే ప్రతికూలతను తొలగిస్తాయి. అటువంటి పరిస్థితిలో లవంగాలు, కర్పూరం కలిసి కాల్చడానికి ఒక చట్టం ఉంది. ప్రతికూల శక్తిని తొలగించడానికి కర్పూరం మరియు లవంగాలు హవాన్ మరియు పూజన్ మొదలైన వాటిలో కలిసి కాల్చడం మీరు చూసారు. నేషనల్ సెంటర్ ఫర్ బయోటెక్నాలజీ ఇన్ఫర్మేషన్ (ఎన్సిబి) అధ్యయనం ప్రకారం, లవంగాలు ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలను కలిగి ఉన్నాయి. దీన్ని ఏ రూపంలోనైనా తీసుకోవడం మంచిది మరియు ఆహారంలో తీసుకోవడం రక్తంలో చక్కెర స్థాయి మరియు కాలేయాన్ని నిర్వహించడానికి సహాయపడుతుంది.

లవంగాన్ని లవంగం నూనె, లవంగం పొడి, లవంగాన్ని కాల్చడం లేదా తినడం వంటివి ఏ విధంగానైనా ఉపయోగించవచ్చు. చాలా మంది టీ మొదలైన వాటికి లవంగాలు వేసి రోజూ తింటారు. లవంగంలో ఖనిజ వంటి ఖనిజము ఉంది, ఇది మెదడు పనితీరుకు మంచిది. ఇది అనేక రకాల యాంటీఆక్సిడెంట్లు మరియు యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంది మరియు అందువల్ల లవంగాల వాడకం ప్రయోజనకరంగా ఉంటుంది. మీరు దీనిని ఆహారంలో ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి ఆలోచిస్తే, అవి కూడా తక్కువ కాదు. క్యాన్సర్ నిరోధక సమ్మేళనాన్ని నిర్మించడంలో ఇది సహాయపడుతుందని ఒక పరిశోధన చెబుతోంది. లవంగాలలో కనిపించే యూజీనాల్ సమ్మేళనం క్యాన్సర్‌తో పోరాడే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. అయితే, దీన్ని ఎక్కువగా తినకూడదని గుర్తుంచుకోవాలి, లేకపోతే అది కడుపు లోపల వేడెక్కుతుంది మరియు నష్టాన్ని కూడా కలిగిస్తుంది. ఇంట్లో లవంగాలను కాల్చడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు మీరు అర్థం చేసుకోవాలి. అయితే, మీరు 1 టీస్పూన్ లవంగాలను మాత్రమే కాల్చాలి. దీన్ని ఎక్కువగా బర్న్ చేయవద్దు. అలాగే, మీకు శ్వాసకోశ సమస్య ఉంటే దీన్ని చేయవద్దు. మీరు లవంగాలతో కర్పూరం కూడా కాల్చవచ్చు, ఈ రెండూ వాస్తు మరియు సైన్స్ రెండింటి నుండి ప్రయోజనకరంగా ఉంటాయి.

# ఒమేగా -3 కొవ్వు ఆమ్లాల సంక్షిప్త అవలోకనం

ఒమేగా -3 మీరు తీసుకోవలసిన ఒక పోషక సప్లిమెంట్ అని చెప్పడం ద్వారా ప్రారంభిస్తాను. దీర్ఘకాలికంగా, ఒమేగా -3 అసంతృప్త కొవ్వుల వైద్య ప్రయోజనాలను సర్వే చేయడానికి వివిధ క్లినికల్ ప్రిలిమినరీలు తయారు చేయబడ్డాయి. ఈ మార్గాల యొక్క ప్రధాన ఆందోళన ఏమిటంటే, ఒమేగా -3 తీసుకోవడం మీరు దృ ంగా ఉన్నారా లేదా విభిన్న శ్రేయస్సు పరిస్థితులను ఎదుర్కొంటున్నారా అనేది మీ శ్రేయస్సుకు సహాయపడుతుంది.

ఒమేగా -3 అసంతృప్త కొవ్వులపై మన ఆధారపడటానికి మూలం ఇంకా అస్పష్టంగా ఉంది, అయితే ఈ విషయం యొక్క నిజం ఏమిటంటే ఒమేగా -3 అసంతృప్త కొవ్వులు మన శరీరం యొక్క ముఖ్యమైన నిర్మాణ చతురస్రాల్లో ఒకటి.

ఒమేగా -3 అసంతృప్త కొవ్వులు ప్రాథమిక అసంతృప్త కొవ్వులు: అవి మానవ శ్రేయస్సు కోసం చాలా అవసరం, అయితే శరీరం వాటిని తయారు చేయలేవు, అంటే మీరు వాటిని ఆహారం ద్వారా పొందాలని సూచిస్తుంది. ఒమేగా -3 అసంతృప్త కొవ్వులు సాధారణంగా 3 రకాల అసంతృప్త కొవ్వులను సూచిస్తాయి: ఒఒం (ఆల్ఫా-లినోలెనిక్ తినివేయు), ఇఖం (ఐకోసాపెంటెనోయిక్ తినివేయు), ఆఊం (డోకోసాహెక్సేనోయిక్ తినివేయు). ఒమేగా -3 అసంతృప్త కొవ్వులను చేపలలో చూడవచ్చు, ఉదాహరణకు, సాల్మన్, చేపలు మరియు హాలిబట్, ఆకుపచ్చ పెరుగుదల మరియు క్రిల్ సహా ఇతర చేపలు, కొన్ని మొక్కలు మరియు గింజ నూనెలు.

ఒమేగా -3 అసంతృప్త కొవ్వులు సెరెబ్రమ్ పనిలో కీలకమైన పనిని హిస్తాయి, అదే విధంగా అభివృద్ధి మరియు మెరుగుదల ఆశించాలి. కొరోనరీ అనారోగ్యం ప్రమాదాన్ని తగ్గిస్తున్నందున అవి అదనంగా ప్రసిద్ధి చెందాయి. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ప్రతి వారంలో 2 సార్లు చేపలు (ముఖ్యంగా జిడ్డైన చేపలు, మాకేరెల్, లేక్ ట్రౌట్, హెర్రింగ్, సార్డినెస్, ట్యూనా ఫిష్ మరియు సాల్మన్) తినాలని సూచిస్తుంది.

ఒమేగా -3 అసంతృప్త కొవ్వులు చికాకును తగ్గిస్తాయని మరియు అంతరాయం కలిగించే అంటువ్యాధుల జూదంతో తక్కువ సహాయపడతాయని పరీక్షలో తేలింది, ఉదాహరణకు, కొరోనరీ అనారోగ్యం, ప్రాణాంతక పెరుగుదల మరియు ఉమ్మడి మంట. ఒమేగా -3 అసంతృప్త కొవ్వులు మనస్సులో బాగా కలిసిపోతాయి మరియు మానసిక (సెరెబ్రమ్ మెమరీ మరియు ఎగ్జిక్యూషన్) మరియు పనిని నిర్వహించడానికి ముఖ్యమైనవి అనే అభిప్రాయాన్ని ఇస్తాయి. గర్భధారణ సమయంలో తల్లుల నుండి తగినంత ఒమేగా -3 అసంతృప్త కొవ్వులు తీసుకోని నవజాత పిల్లలు దృష్టి మరియు నరాల సమస్యలను సృష్టించే ప్రమాదం ఉంది. ఒమేగా -3 అసంతృప్త కొవ్వు లేకపోవడం వల్ల కలిగే దుష్ప్రభావాలు అలసట, నిస్సహాయ జ్ఞాపకశక్తి, పొడి చర్మం, గుండె సమస్యలు, మనస్సు యొక్క స్థితి లేదా దు ఖం మరియు నిస్సహాయ కోర్సును కలిగి ఉంటాయి.

పిండం జీవితం యొక్క చివరి త్రైమాసికంలో మరియు ప్రారంభ రెండు సంవత్సరాల యవ్వనంలో, మనస్సు వేగంగా అభివృద్ధి చెందుతున్న సమయం గుండా వెళుతుంది - "సెరెబ్రమ్ డెవలప్మెంట్ స్ప్రే." ఈ కాలంలో పోషక లోపం మనస్సు పనితో బేరం చేస్తుంది. సెరెబ్రమ్ డెవలప్మెంట్




స్ప్రే సమయంలో స్పష్టమైన, గ్రహణ, మానసిక మరియు ఇంజిన్ న్యూరల్ ఫ్రేమ్‌వర్క్‌ల మెరుగుదలకు అవసరమైన ఒక అనుబంధం ఆఊం. మానసిక ఆరోగ్యానికి ఆఊం యొక్క కేంద్ర ప్రాముఖ్యత గత పోటీ. న్యూరాన్లు కణ పొరలతో వెళ్లడంతో ఆక్సాన్లు మరియు డెన్డ్రిటిక్ విస్తరణలను నిరంతరం ఆకృతి చేస్తాయి. అభివృద్ధి చెందుతున్న పొర మధ్యస్తంగా ద్రవంగా ఉండాలి మరియు సెల్ పొరలలో ఆఊం అత్యంత ద్రవపదార్థం. నిజమే, మైండ్ సర్క్యూట్ల యొక్క అవసరమైన యుటిలిటేరియన్ యూనిట్లు అయిన న్యూరల్ కనెక్షన్లు కూడా ముఖ్యంగా ఆఊం లో అభివృద్ధి చెందిన చిత్రాలను ఉపయోగించి ఉత్పత్తి చేయబడతాయి. రెటీనా, ఆచరణాత్మకంగా సెరెబ్రమ్ యొక్క విస్తరణ, శరీరంలోని అన్ని ఫోన్ రకాల అత్యంత ద్రవ చిత్రాలతో స్తంభాలు మరియు శంకువులను కలిగి ఉంటుంది; అవి కూడా ఆఊం లో అనూహ్యంగా మెరుగుపరచబడ్డాయి. తాత్కాలికంగా ప్రాంప్ట్ చేయబడిన ఒమేగా -3 లేని పరిశోధనా సౌకర్యం జీవులు (ఎలుకలు, ప్రైమేట్స్) రెటీనా నిర్మాణం, దృశ్య పదును మెరుగుదల మరియు తెలివైన అమలులో లోపాలను చూపుతాయి.

# అరటిపండు వల్ల కలిగే ప్రయోజనాలు..

మీరు మీ శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచాలనుకుంటే సరైన మొత్తంలో ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. పిల్లలకు రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుంది మరియు ప్రస్తుత పరిస్థితుల్లో, పిల్లలను ఆరోగ్యంగా ఉంచడం మరియు అధిక రోగనిరోధక శక్తి కలిగిన ఆహారాన్ని తినడం అవసరం. తినడానికి ఎక్కువ ఇష్టపడని పిల్లలు చాలా మంది ఉన్నారు. ప్రతి రోజు ఈ కొత్త ధర. తల్లులు కూడా తినకూడదనే వాదనలతో విసుగు చెందుతారు. కానీ తల్లులు తమ పిల్లలను పోషకమైన ఆహారాన్ని తినమని ఒప్పించారు. తల్లులు పిల్లల ఆహారంలో అరటిపండును చేర్చడం మర్చిపోవద్దని సలహా ఇస్తారు. ఎందుకంటే అరటిలో మెగ్నీషియం, విటమిన్ బి, ఫైబర్, పొటాషియం, ఐరన్, విటమిన్ ఎ మరియు బయోటిన్ వంటి అనేక పోషకాలు ఉన్నాయ . వారు అల్పాహారం కోసం లేదా పగటిపూట ఎప్పుడైనా అరటిపండు తినవచ్చు, రోజువారీ ఆహారంలో అరటితో సహా శరీరానికి శక్తిని ఇస్తుంది. అరటిలో పెక్టిన్ అనే ఫైబర్ ఉంటుంది, ఇది జీర్ణక్రియను ఆరోగ్యంగా ఉంచుతుంది. పిల్లలకు ప్రతిరోజూ అరటిపండు ఇవ్వడం వల్ల కడుపు ఆరోగ్యంగా ఉంటుంది. అరటి నుండి పొటాషియం పొందడంతో పాటు, పిల్లల ఎముకలు బలపడతాయి. అరటిపండు తినడం మెదడును చురుకుగా ఉంచుతుంది మరియు అవి చదవడం లేదా ఏదైనా బాగా దృష్టి పెట్టగలవు. అదనంగా, అరటిలో ఇనుము, ఫోలేట్, విటమిన్ బి 12 మరియు రాగి వంటి అంశాలు ఉంటాయి, ఇవి ఎర్ర రక్త కణాల ఏర్పాటుకు సహాయపడతాయి. అందువల్ల, అరటిపండ్లు పోషకాలు అధికంగా ఉన్నందున అనేక విధాలుగా ప్రయోజనకరంగా ఉంటాయి. పిల్లలతో పాటు, అరటిపండ్లు కూడా వాహనదారులకు అనేక విధాలుగా ఉపయోగపడతాయి. రుతుపవనాలు ప్రారంభమైన వెంటనే, మొక్కజొన్న మార్కెట్లో లభిస్తుంది. అమెరికన్ మొక్కజొన్న స్థానిక మొక్కజొన్నగా ఉపయోగించినప్పటికీ,




గత కొన్ని సంవత్సరాలుగా ప్రాచుర్యం పొందింది. మేము నడక కోసం బయటకు వెళ్ళినప్పుడు కూడా, మొక్కజొన్న ట్రక్ ఉన్న చోట ఉడికించిన మొక్కజొన్న తినడానికి చాలా సరదాగా ఉంటుంది. చాలా మందికి కాల్చిన మొక్కజొన్న అంటే ఇష్టం. మొక్కజొన్న యొక్క ప్రత్యేకత ఏమిటంటే, ఆవిరి మరియు కాల్చడం దాని నాణ్యతను మార్చదు.

మొక్కజొన్న రుచికరమైనది మాత్రమే కాదు, శరీరానికి పోషకమైనది. పిల్లలు మొక్కజొన్నను ప్రత్యేకంగా తినాలి. మొక్కజొన్న పిల్లల అభివృద్ధికి ఉపయోగపడుతుంది. ఇందులో ఖనిజాలు, విటమిన్లు, కాల్షియం పుష్కలంగా ఉన్నాయి. ఇది పిల్లల అభివృద్ధికి ఉపయోగపడుతుంది.అరటి ఆరోగ్య ప్రయోజనాలు - అంతిమ గైడ్ "అరటిపండ్లు సాధారణ సహజ ఉత్పత్తి, ఇది ప్రపంచవ్యాప్తంగా ప్రతిచోటా ఉంది, అరటి యొక్క ప్రయోజనం ఏమిటని చాలా మంది అడిగితే చాలా ఆశ్చర్యంగా ఉంది.

అరటి మాకు ఎంత మంచిదో నేను మీకు వివరిస్తాను, చాలా మంది అరటిపండు తింటారు కాని అరటి గురించి నమ్మశక్యం కాని నిజాలు వారికి తెలియదు. అరటి తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటి. అరటి అనేది మనకు ఆరోగ్యంగా ఉండే మాయా పండు అని వారికి తెలియదు. ప్రతి ఒక్కరూ తమ బాల్యంలోనే రోజుకు ఒక ఆపిల్ తినడం వైద్యుడిని దూరంగా ఉంచుతారు. ఇది చాలా మంది వైద్యులు, టీవీ ప్రకటనలలో వినబడే ఒక సాధారణ పంక్తి, అయితే వేచి ఉండండి, రెండు అరటి కూడా వైద్యుడిని దూరంగా ఉంచగలదని మీరు ఎప్పుడూ వినలేదు.

అరటి యొక్క సాధారణ పరిమాణంలో 110 గ్రాముల కేలరీలు ఉంటాయి. అందువల్ల, ఇది ఫైబర్స్ మరియు మూడు రకాల చక్కెరలను కలిగి ఉన్న తక్షణ శక్తిని ఇస్తుంది. పరిశోధన ప్రకారం 2 అరటి 90 నిమిషాల వ్యాయామంలో సరైన శక్తిని ఇస్తుంది, అందువల్ల అథ్లెట్లు మరియు జిమ్ శిక్షకులు అరటిపండ్లు తినడానికి కారణం. విలక్షణమైన అరటిలో పోషకాల మాదిరిగానే ఎక్కువ శక్తి ఉంటుంది

# మృతకణాల్ని తొలగిస్తాయి



ముఖ వర్చస్సు మెరిసిపోవాలంటే చర్మానికి విటమిన్లు అందాలి. బాదం నూనెలో ఎ, ఇ విటమిన్లు ఉంటాయి. ఈ నూనె మృతకణాల్ని తొలగించడంలో సాయపడుతుంది. సమపాళ్లలో బాదం, కొబ్బరినూనె కలిపి నల్లటి వలయాలపై రాస్తే కొద్ది రోజులకు అవి మాయమవుతాయి.

రెండు చెంచాల బాదం నూనెలో చెంచా నిమ్మరసం వేయాలి. దీన్ని ముఖానికి ప్యాక్‌లా వేసి అరగంట తర్వాత గోరువెచ్చని నీళ్లతో కడిగేస్తే ముఖం మెరిసిపోతుంది. బాదం, ఆముదం నూనె మిశ్రమం జుట్టు పెరగడంలో సాయపడుతుంది. నాలుగు చెంచాల బాదం నూనెలో మూడు చెంచాల ఆముదం వేసి బాగా కలపాలి. దీన్ని జుట్టుకు రాసి శుభ్రమైన వస్త్రంతో చుట్టేయాలి. అరగంటయ్యాక షాంపూతో కడిగేస్తే జుట్టు అందంగా తయారవుతుంది. ప్రతి రోజూ రాత్రి పడుకునే ముందు బాదం నూనె ముఖానికి రాస్తుంటే చర్మం మెరిసిపోతుంది. పావుగంట పాటు బాదం నూనెని ముఖానికి మర్దన చేశాక గంధంతో ఫేస్‌ప్యాక్ వేస్తే ముఖానికి అదనపు సొగసు చేరుతుంది. సమపాళ్లలో బాదంనూనె, తేనె మిశ్రమాన్ని తీసుకుని ముఖానికి రాస్తే మృదువైన చర్మం మీ సొంతమవుతుంది. చెంచా చొప్పున బాదం నూనె, చక్కెర తీసుకుని కలిపి, దాన్ని వేళ్లతో తీసుకుని ముఖంపై వలయాకారంగా పది నిమిషాల పాటు రుద్దాలి. పది నిమిషాల తర్వాత గోరువెచ్చని నీళ్లతో కడిగేయడం వల్ల మృతకణాలు తొలగిపోయి ముఖం శుభ్రంగా మారుతుంది. అరచెంచా చొప్పున బాదం నూనె, తేనె తీసుకుని మిశ్రమంలా చేసి నిద్రపోయే ముందు నల్లటి వలయాలపై రాస్తే చక్కటి ఫలితం ఉంటుంది. ఆముదం, బాదం నూనె మిశ్రమాన్ని నల్లగా మారిన పెదాలపై తరచూ రాస్తే అవి గులాబీ రంగులోకి మారతాయి.